# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 27, మార్చి 2025 | 16 పేజీలు


## రెవెన్యూ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ కోయ

16లో..

# అధికారులకు ఆఫర్... సిబ్బందికి సఫర్

2లో..



## అధికారులకు మల్టీజోన్... సిబ్బందికి 317 జీవో



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:
ఆ శాఖలో అధికారులకు ఆఫర్ లా సిబ్బందికి సఫర్ లా గత ప్రభుత్వం తీసుకోవచ్చిన 317 జీవో ఉండటం విశేషం..జీవో ఒక్కటే కానీ అధికారికి ఒక రూల్, కింది స్థాయి సిబ్బంది మరో రూల్ ఉండటం కాస్త ఆలోచించాల్సిందే..ఈ జీవో ఎంతోమంది పోలీస్ శాఖలో ఉన్న సిబ్బందితో పాటు ఇతర శాఖల్లో పని చేసే సిబ్బందిని కూడా వేదిస్తుందనే చెప్పుకోవచ్చు.. జీవో పై ఎంతో వ్యతిరేకత ఉన్నపటికీ అప్పటి ప్రభుత్వం అమలు చేసింది.. అధికారుల పట్ల కనికరంతో వ్యవహరిస్తూ సిబ్బంది పట్ల కఠినంగా అమలు చేస్తున్న 317 జీవో తో సతమతమవుతున్న పోలీస్ కానిస్టేబుల్ జీవితాలపై వార్త ప్రత్యేక కథనం....



## రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందించడమే లక్ష్యం

### బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త : బీసీ రిజర్వేషన్ ఫలాలు బి.సి. కులంలోని అందరికీ అందించడమే తమ లక్ష్యమని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ స్పష్టం చేశారు. పిచ్చగుంట్ల, బుడబుక్కల, దొమ్మరి, తమ్మలి తదితర కులాల స్థితిగతులను తెలుసుకునేందుకు బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు జిల్లా పర్యటనలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేములవాడ మహాలక్ష్మి వీధిలోని దొమ్మరి వారు, న్యూ అర్బన్ కాలనీలోని పిచ్చ గూంట్ల వారు, సిరిసిల్ల మార్కెట్ యార్డ్ సమీయంలోని ఇందిరా నగర్ లోని పిచ్చ గూంట్ల వారు, గీతానగర్ సమీపంలోని దొమ్మరి వారితో సమావేశమయ్యారు.

2లో..

## అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం అందించాలి



కలెక్టర్ పమేలా సత్పతి

16లో..

కరీంనగర్,ప్రభాతవార్త: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసుల నమోదు, పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం తదితర అంశాలపై జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగింది. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నమోదైన అట్రాసిటీ కేసులు, పరిష్కరించిన కేసులు, బాధితులకు అందిన పరిహారం గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కేసు పూర్వాపరాలను పరిశీలించి బాధితులకు త్వరి తగతిన న్యాయం జరిగే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని అన్నారు.

# అధికారులకు ఆఫర్...సిబ్బందికి సఫర్

మొదటి పేజీ తరువాయి..

**అధికారులకు ఆఫర్:**

గత ప్రభుత్వం తీసుకువచ్చిన 317 జీవో అధికారులకు వరంలా మారింది. పోలీస్ శాఖలో సబ్ ఇన్స్పెక్టర్ పై స్థాయి అధికారులకు ఈ జీవో అవకాశాల అందలమెక్కిస్తుండగా సిబ్బందికి మాత్రం శాపంగా మారింది. స్థానికత ఆధారంగా జీవో తీసుకొచ్చామని చెప్పినా అప్పటి ప్రభుత్వం అధికారులకు పట్ల సానుభూతితో వ్యవహరించినట్లు చెప్పకనే చెబుతుంది. జోన్, మల్టీ జోన్ పరిధిలో అధికారులు పనిచేసేందుకు అవకాశం ఇవ్వగా సిబ్బందిని మాత్రం జోన్ పరిధికే పరిమితం చేస్తూ వారి స్థానికతను ప్రశ్నించే విధంగా అమలు చేసింది. అధికారుల బదిలీలకు ఎలాంటి అడ్డు చెప్పకుండా అవకాశాలు కల్పించడంతోపాటు వారు కోరుకున్న చోట పని చేసే విధంగా ప్రభుత్వ శాఖల్లో అమలయింది. దీని ఫలితంగా ఒకప్పుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో స్థానికుడిగా పోస్టింగ్ చేయలేని అధికారులు, ఇప్పుడు అదే ఉమ్మడి జిల్లాలో విడిపోయిన ప్రాంతాల్లో స్థానికులుగా చూపిస్తూ పోస్టింగులు చేస్తున్నారు.

**సిబ్బందికి సఫర్:**

317 జీవో అన్ని ప్రభుత్వ శాఖల్లో కిందిస్థాయి సిబ్బందికి శాపంగా మారింది. ముఖ్యంగా పోలీస్ శాఖలో ఉమ్మడి జిల్లాల్లో స్థానికులుగా ఉన్న కానిస్టేబుళ్ళు ఈ జీవో పుణ్యమా అని స్థానికేతరులుగా మారారు. బదిలీల పేరిట ఉమ్మడి జిల్లా పరిధి దాటి, వారి జోన్ పరిధిలోని జిల్లాలకు బదిలీ చేసి వారి కుటుంబాల్లో తీరని ఆవేదనను మిగిల్చారు. పాతికేళ్లు పనిచేసిన పదోన్నతి లేని జీవితాలు గడుపుతున్న కానిస్టేబుళ్లు ఈ జీవో పుణ్యమా అని కొత్తగా ఏర్పడిన జోన్ లోని జిల్లాలలో పనిచేయడం ఇబ్బందిగా మారింది. ఉద్యోగ నిర్వహణ కుటుంబ బాధ్యతలు, పిల్లల చదువులు అన్ని వదిలిపెట్టి కొత్త చోట పని చేయాల్సి రావడం అధికారులు వారి పట్ల కనికరం లేకుండా వ్యవహరించడం వల్ల పదవి విరమణ దగ్గర ఉన్న ఎంతో మంది కానిస్టేబుళ్లు స్వచ్ఛంద పదవీ విరమణకు సిద్ధపడ్డారు. కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం ఈ జీవోను సవరించి ప్రభుత్వ శాఖల్లో పని చేసే సిబ్బందికి వెసులుబాటు కల్పిస్తామని హామీ ఇచ్చిన ఇంతవరకు అమలుకు నోచుకోలేదు. గత ప్రభుత్వ హయంలో జరిగిన ప్రతి తప్పును,కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎత్తి చూపిస్తూ వస్తుంది..ఈ తరుణంలో 317 జీవో పై పునరాలోచించి ఏమైనా వేసులు బాటు కల్పిస్తారేమో అనే ఆశతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కానిస్టేబుల్స్ ఎదురుచూస్తున్నారు..

# రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందించడమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

తమ్మల పేరిట కులం సర్టిఫికెట్ ఇవ్వాలి తమ్మల కులం వారితో బీసీ కమిషన్ బాధ్యులు మాట్లాడారు. తమ్మల కులానికి శూద్ర, నాన్ బ్రాహ్మణ్ పేరిట కులం సర్టిఫికెట్ ఇవ్వడం తో ఆలయాల్లో అర్చక, ఇతర ఉద్యోగాల్లో పొందడంలో ఇబ్బంది పడుతున్నామని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. తమకు తమ్మల పేరిట కులం సర్టిఫికెట్ ఇవ్వాలని కోరారు. తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. దొమ్మరి కులం పేరు మార్చాలి కులం సర్టిఫికెట్లో తమ కులం పేరు ను గాడే వంశీయులు గా మార్చాలని దొమ్మరి కులం బాధ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వేములవాడ, సిరిసిల్లలోని వారి ఇండ్లు, ఆర్థిక, విద్యా స్థితిగతులను కమిషన్ చైర్మన్, సభ్యులు తిరిగి పరిశీలించారు. వారి ఉపాధి మార్గాలు, ఆదాయ స్థితి,విద్యా స్థితి పై ఆరా తీశారు. కులం పేరు దొమ్మరి ఉండడంతో తాము సమాజంలో ఇబ్బంది పడుతున్నామని వివరించారు . విద్యాలయాలు, ప్రభుత్వ సంస్థల్లో అవమానానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడారు. దొమ్మరి కులం పేరు సమస్య పై అధ్యయనం చేసేందుకు ఇక్కడికి వచ్చామని తెలిపారు.!!అనంతరం వేములవాడ లోని న్యూ అర్బన్ కాలనీ, సిరిసిల్ల ఇందిరానగర్ లోని పిచ్చగూంట్ల (వంశరాజ్), పలువురు ఇండ్లలోకి వెళ్ళి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడారు. వారు చేస్తున్న పని, ఎన్ని!! కుటుంబాలు ఎందరు ఉన్నారో ఆరా తీశారు. నెలకు ఎంత ఆదాయం వస్తుంది, విద్యా స్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కులం పేరు పిచ్చగూంట్ల ఉండడంతో తాము సమాజంలో ఇబ్బంది పడుతున్నామని వివరించారు. విద్యాలయాలు, ప్రభుత్వ సంస్థల్లో అవమానానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ ఫలాలు కులంలోని అందరికీ అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు!! రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించే బిల్లు కు శాసన సభలో ఆమోదింపజేసిందని తెలిపారు. కులం పేరిట ఇబ్బంది పడుతున్నవారు ఆత్మ న్యూనతా భావానికి గురికావద్దని పేర్కొన్నారు. పిల్లలను తప్పకుండా చదివించాలని, రిజర్వేషన్ ఫలాలు పొందాలని సూచించారు. ఆయా కులాల పేర్ల మార్పు అంశం వచ్చే నెలలో పరిష్కరిస్తామని తెలిపారు. బీసీ కులాల్లోని అందరికీ రాజ్యాంగ ఫలాలు అందించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాల్లో పర్యటించామని గుర్తు చేశారు. త్వరలో మిగతా జిల్లాల్లో పర్యటించి, ఆయా బీసీ కులాల స్థితిగతులను నేరుగా తెలుసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టిందని వివరించారు. అర్హులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. బీసీ కులాల బాధ్యులు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. తమ సమస్యలు పరిష్కరించాలని పలు కులాల ప్రతినిధులు బీసీ కమిషన్ చైర్మన్ కు విన్నవించారు. రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకోవడంలో ఇబ్బందులు పరిష్కరించేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో రాధా భాయ్, తహసీల్దార్లు విజయ్ ప్రకాష్ రావు, మహేష్ కుమార్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజ మనోహర్ రావు, వివిధ బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# వేతనాలు అందక ఫీల్డ్ అసిస్టెంట్ల ఆర్ధిక ఇబ్బందులు

చెన్నారావుపేట, మార్చి 26, ప్రభాతవార్త

వేతనాలు రాకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్ల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షుడు గుగులోతు రమేష్, జిల్లా కార్యదర్శి మర్రి సురేష్‌లు అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపిడివో శ్రీవాణికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ఉపాధిహామి పనులు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. అలాంటిది గత మూడు నెలలుగా వేతనాలు నిలిచిపోయాయన్నారు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. పెరిగిన ధరలకు



అనుగుణంగా వేతనాలు పెంచాల్సింది పోయి వచ్చే వేతనాలే రావడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేతనాలు వచ్చేలా చూసి న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, జంపాల రాజయ్య, ఇస్లావత్ రాములు, వసంత, సరిత, శ్రీలత, తప్పెట రమేష్, కర్ణాకర్, మోహన్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**పరీక్షలు పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**చెల్పూర్, గణపురం పదవ తరగతి పరీక్ష కేంద్రాల తనిఖీ.**

*గణపురం మార్చి 26 ప్రభాతవార్త*



పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని పరీక్షలు ముగిసే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.బుధవారం గణపురం మండలంలోని చెల్పూర్ జడ్పిఎస్ఎస్, అలాగే మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి రీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా కలెక్టర్ అన్ని గదులను పరిశీలించారు. విద్యుత్, తాగునీరు, వైద్య తదితర మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్షల నిర్వహణ పై చీఫ్ సూపరింటెడెంట్లకు పలు సూచనలు చేశారు. పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారనే వివరాలు, పరీక్షా కేంద్రాలోని ఏర్పాట్లును కలెక్టర్ పరిశీలించారు. పరీక్షల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన రికార్డులను, ప్రశ్న పత్రాలు, పరీక్షల అనంతరం జవాబు పత్రాల తరలింపుకు సంబంధించిన వివరాలనుఅధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 21వ తేదీ నుండి ప్రారంభమైన 10వ తరగతి పరిక్షలు ఏప్రిల్ 4వ తేదీ వరకు జరుగనున్నాయని తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన అన్ని పరీక్షలు చాలా ప్రశాంతంగా జరిగాయని, తదుపరి జరుగనున్న పరీక్షలు కూడా ఇదే స్ఫూర్తితో పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పరీక్షలు జరుగుతున్న తీరు పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సెల్ ఫోన్స్, వాచీలు, ఎలక్ట్రానిక్. పరికరాలు పరీక్ష కేంద్రాల్లోకి తీసుకురాకుండా నిశితంగా పరిశీలించాలని అన్నారు. మాస్ కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, కాపీయింగ్ కు పాల్పడితే మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలు ముగిసేంత వరకు కూడా ఎంతో అప్రమత్తతతో పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రశ్నపత్రాలను తప్పనిసరిగా తగిన పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య క్లోస్డ్ వాహనంలో తరలించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, చీఫ్ సూపరింటెండెట్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ డా.సత్యశారద**



*నర్సంపేట, మార్చి 26, ప్రభాతవార్త*

ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.సత్యశాదర ఆదేశించారు. గురువారం నర్సంపేట మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ఎల్ఆర్ఎస్ క్రింద క్రమబద్ధీకరణకు చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 26 ఆగస్టు 2020కు ముందు రిజిస్ట్రేషన్ అయిన ఫ్లాట్లు, లేఅవుట్ల క్రమవద్ధీకరణ ఈ నెల 31తో ముగుస్తున్నందున దరఖాస్తుదారులు త్వరితగతిన ఫీజు చెల్లించి 25 శాతం రిబేట్ పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఫ్లాట్ల క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తుదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోగా అధికారులు బాగా స్పందిస్తున్నారని వారు తెలిపారు. నర్సంపేట మున్సిపల్ పరిధిలో 5732 మంది దరఖాస్తు చేసుకోగా 2271 క్రమబద్ధీకరణకు మంజూరు చేయగా, 293 మంది ఫీజు చెల్లించారని 186 మందికి క్రమబద్ధీకరణ పత్రాలు అందజేయడం జరిగిందని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకొని దరఖాస్తు దారులు సకాలంలో లేఅవుట్ల క్రమబద్ధీకరణ చేయించుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారులు రుసుము చెల్లించిన 48 గంటల్లోనే ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సంధ్య, టిపివో వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు విఫలం

గోదావరిఖని, ప్రభాతవార్త:




సింగరేణిలో సుదీర్ఘకాలం తర్వాత గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలతో స్ట్రక్చర్ సమావేశాలు జరిగినప్పటికీ ఇప్పటి వరకు ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని, మరికొన్ని సమస్యలు పరిష్కారం కోసం కమిటీలు వేస్తామని చెప్పి కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని, సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు పూర్తిగా విఫలం అయ్యాయని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. గోదావరిఖని శ్రామిక భవన్‌లో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికైనా సింగరేణి యజమాన్యం ఎప్పటి నుంచో పెండిరగ్‌లో ఉన్న మారుపేరుల విజిలెన్స్ పెండిరగ్ కేసులు, తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు 11వ మహాసభలు ఝార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో ఈ నెల 28 నుంచి 30 వరకు జరుగను న్నాయని, ఈ మహాసభల్లో పాల్గొనేందుకు సింగరేణి నుంచి 30 మంది డెలిగేషన్‌గా వెళ్తున్నామని, సింగరేణి కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యలపై ఈ మహాసభల్లో పూర్తి స్థాయిలో చర్చిస్తామని అన్నారు. సొంతింటి పథకం అమలు, అలవెన్స్‌లపై ఐటి మాఫీ, పెన్షన్, డెజిగ్నేషన్‌లో మార్పు, బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ఈ మూడు రోజుల్లో జరుగుతున్న మహాసభలలో పూర్తిస్థాయిలో చర్చించి, రానున్న మూడు సంవత్సరాలకు పోరాటాలు రూపుదిద్దుకొని కొత్త నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మేదరి సారయ్య, ఆర్జీ 1 అధ్యక్షులు ఆరేపల్లి రాజమోళి, రాష్ట్ర కమిటీ సభ్యులు తోట నరహరి రావు, ఆర్జీ 1 ఉపాధ్యక్షులు ఎస్‌కె గౌస్, మంగళ శివరాంరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు మహాసభల్లో పాల్గొనేందుకు సింగరేణి నుండి ఎస్‌సిఇయు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాజారెడ్డి, మంద నరసింహతోపాటు, బ్రాంచీల నుండి 30 మంది డెలిగేషన్స్ రామగుండం రైల్వే స్టేషన్ నుండి బయలుదేరి వెళ్లారు.

# జిడికె 2, 2ఎలో డిడిఎంఎస్ సందర్శన



గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2, 2ఎ గనిని డిడిఎంఎస్ బి.వెంకన్న బుధవారం సందర్శించారు. ముందుగా గనిలోని పని స్థలాలను సందర్శించారు. గనిలోని ఎస్‌ఎస్ 13/2 ప్యానల్ పని స్థలంను సందర్శించి అక్కడ ఉన్న పని స్థలంలో పైకప్పు, సైడ్‌లను భద్రతతో కూడిన రక్షణ చర్యలను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా గమనిస్తూ పటిష్టమైన సపోర్ట్ చేయాలని అధికారులకు, సూపర్ వైజర్‌లకు సూచించారు. అదేవిధంగా ఈ మధ్యనే డబ్ల్యూసిఎల్, సిఐఎల్‌లో రూఫ్ అండ్ సైడ్ ఫాల్ ప్రమాదాలు సంభవించాయని తెలిపారు. అటువంటి వాటికి ఆస్కారం లేకుండా భూగర్భ గనుల్లో పైకప్పు పడిపోవడం, సైడ్ ఫాల్ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి చేయాలని తెలిపారు. అనంతరం జిడికె 2, 2 గనికి సంబంధించి సర్వే రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి బి.సాయి ప్రసాద్, ఏజంట్ కె.చంద్రశేఖర్, గని సాట్యూటరీ మేనేజర్ డి.రమేష్ బాబు, గని మేనేజర్ ఎస్‌కె.అల్లావుద్దీన్, సేఫ్టీ ఆఫీసర్ డి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అన్నారంలో దొంగల హల్ చల్

నాలుగు ఇండ్లలో అర్ధరాత్రి దోపిడి..

బంగారం, వెండి, బైక్ ను ఎత్తుకెళ్లిన దొంగలు..

మానకొండూర్, ప్రభాతవార్త :





ఒకే గ్రామంలో అర్ధరాత్రి నాలుగు ఇండ్లలో దొంగలు చొరబడి బంగారం, వెండి, ఓ మహిళ మెడలోని పుస్తెలతాడును, ద్విచక్ర వాహనం, నగదును దోచుకెళ్లిన సంఘటన మానకొండూరు మండల పరిధిలోని అన్నారం గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. బుధవారం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని అన్నారం గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి గ్రామానికి చెందిన మధునాల వెంకటమ్మ ఇంటి తాళం పగలగొట్టి 55 తులాల వెండి, 30 వేల నగదు, అలాగే రుద్రోజు వెంకటాచారి ఇంట్లో ముప్పావుతులం బంగారం, 18 తులాల వెండి పట్టీలు, పాకాల రాజిరెడ్డి ఇంటి ఎదుట ఉన్న ద్విచక్ర వాహనం, గొట్టిముక్కల విజయ నిద్రిస్తున్న ఆమె మెడలో నుండి బంగారపు పుస్తెలతాడు (రెండు తులాల బంగారం) ను ఇండ్లలోకి గుర్తుతెలియని దొంగలు చొరబడి ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. గ్రామంలో నాలుగు ఇండ్లలో వరుస దొంగలు పడడంతో గ్రామస్తులు భయాందోళన కు గురై య్యారు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం తెలపడంతో మానకొండూరు సిఐ లక్ష్మీ ఠనారాయణ ఘటన స్థలానికి చేరుకొని జరిగిన దొంగతనాలపై బాధిత కుటుంబ సభ్యులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. క్లూస్ టీం సహాయంతో వేలిముద్రలను సేకరించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు సిఐ తెలిపారు. ఒకే గ్రామంలో నాలుగు ఇండ్లలో దొంగలు పడటం లాంటి సంఘటన మండలంలో మొదటిసారి అని పలువురు చర్చించుకుంటున్నారు. ఇటీవల మానకొండూర్ ప్రభుత్వ పాఠశాలలో, నేడు అన్నారం గ్రామంలో వరసగ దొంగలు పడడంతో మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా పల్లెల్లో పోలీసులు నిఘా ఏర్పాటు చేయాలని, అర్ధరాత్రి వేళలో పెట్రోలింగ్ మరింతగా చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం

ప్రభాతవార్త కాల్వ శ్రీరాంపూర్:



రాష్ట్ర ప్రభుత్వం పశుసంపదపై ప్రత్యేక దృష్టి పెట్టిందని కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి అన్నారు బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని తారుపల్లిలోని ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసి సంపదను పెంచుకొని అంతరించిపోతున్న పశుసంపదపై రైతులు ప్రజలు దృష్టి పెట్టాలని ఆయన అన్నారు 20వేల మందులను పశువుల ఆరోగ్యం కోసం వెచ్చించామన్నారు ఈ కార్యక్రమంలో డిఎంఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి పశువైద్యాధికారి సురేష్ సింగల్ విండో చైర్మన్ రామచంద్ర రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజమల్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ప్రేమ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజ నవీన సదయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రజలు పాల్గొన్నారు.

# పిఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త:



పాలకుర్తి మండలం పుట్నూర్ గ్రామానికి చెందిన కందుగుల రాజేష్ (24) అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబం ఆర్థిక స్థితిని తెలుసుకొని పిఎన్ఆర్ చారిట బుల్ ట్రస్ట్ బుధవారం 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసింది. ముందుగా కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు పెంద్రు డ్కిలెట్ ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పెంద్రు ప్రజ్వల, కోశాధికారి పెంద్రు జీవన్, స్వచ్ఛంద కార్యకర్తలు ప్రేమసాగర్, కృపాకర్, సాంబయ్య, లింగయ్య, ప్రశాంత్, సుమంత్, రాహుల్, రమేష్, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



# అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్, ట్రాక్టర్ పట్టివేత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ మరియు ట్రాక్టర్ ను బుధవారం పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. మండలములోని వెంకట్రావుపల్లె శివారులో కాలువ వద్ద అక్రమంగా సిద్దిపేట కు తరలిస్తున్న మల్కి నగేష్ కు చెందిన టిప్పర్ ను పట్టుకున్నామని తెలిపారు. అంతేకాకుండా తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న సీనియర్ అసిస్టెంట్ పిర్యాదు మేరకు మండలములోని కంది కట్కూరు సబ్ స్టేషన్ వద్ద అక్రమంగా తరలిస్తున్న అదే గ్రామానికి చెందిన దొమ్మాటి అజయ్ కు సంబంధించిన ఇసుక ట్రాక్టర్ పట్టుకున్నామని తెలిపారు. రాత్రిపూట ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్ట రీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమంగా ఇసుకను తరలించిన టిప్పర్, ట్రాక్టర్ ను స్వాదీనం చేసుకొని వ్యక్తులను రిమాండ్ చేశామని అన్నారు.

# గల్లంతైన బాలుడి మృతదేహం లభ్యం

గొల్లపల్లి ప్రభాతవార్త :



మంగళవారం మధ్యాహ్నం స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లిన బాలుడు మృతదేహం బుధవారం లభ్యమైనది పోలీసులు తెలిపారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి మండలంలోని రంగధామునిపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల పోచయ్య కూలి పని చేసుకుని జీవనం కొనసాగిస్తుంటారు ఆయనకు ఇద్దరు కుమారులు చిన్న కుమారుడు నరేష్ మంగళవారం రోజున స్నేహితులతో కలిసి గ్రామ సమీపంలోని చెరువులోకి ఈతకు వెళ్లి చెరువులో మునిగి మృతి చెందటంతో తల్లిదండ్రుల రోదనలతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని బుధవారం రోజున వెలికి తీశారు. మృతుడు ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు కాగా చిన్న కుమారుడు మృతి చెందడంతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. తండ్రి నేరెళ్ల పోచయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిర్ర సతీష్ తెలిపారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

– సిఐ హరి కృష్ణ

కమలాపూర్, ప్రభాత వార్త:

విలాసాగర్ గ్రామానికి చెందిన అంబాల రమేష్ ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను చట్టవిరుద్ధంగా రవాణా చేస్తుండగా బుధవారం విశ్వసనీయ సమాచారం మేరకు సిఐ హరికృష్ణ, పోలీస్ సిబ్బంది రమేష్ ను పట్టుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ పై కేసు నమోదు చేసినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.

# బెల్ట్ షాపులపై దాడులు

## నలుగురిపై కేసు నమోదు

కరీంనగర్ క్రైమ్, ప్రభాత వార్త:

కొత్తపెల్లి మండలం భావుపేట, ఎలగందుల గ్రామంలోని 4 బెల్ట్ షాపులపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 26 వేల రూపాయల విలువచేసే మద్యాన్ని స్వాధీనం చేసుకొని నలుగురిపై కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను చింతకుంట లోని కొత్తపెల్లి పోలీస్ స్టేషన్లో ప్రొబేషనరీ ఐపీఎస్ వసుంధర యాదవ్ మీడియాకు వివరాలు వెల్లడించారు. గ్రామాల్లో అనధికారికంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో దాడులు నిర్వహించామని తెలిపారు. ఈ దాడులలో 26 వేల రూపాయల విలువ చేసే 40,000 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని నలుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న బావుపేట గ్రామానికి చెందిన రెడ్డ వేణి మనోహర్, రాజేష్ ఎలగందుల గ్రామానికి చెందిన దండు శంకరయ్య, బోనాల దశరథం లపై కేసు నమోదు చేశామని పట్టుబడిన మద్యాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో అనధికారికంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.



## సీసీ రోడ్డు నిర్మాణాలకు భూమి పూజ

భీమారం, ప్రభాతవార్త



వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ శ్రీ అది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తో మండలంలోని మన్నెగూడెం గ్రామం లోని మల్లన్న ఆలయం, రేణుకా ఎల్లమ్మ గుడి, ప్రభు రాయుడి గుడికి కావలసిన దిది రోడ్డు నిర్మాణా నికి రూ. 35 లక్షలు మంజూరు కాగా భీమారం మండల శాఖ అధ్యక్షులు, టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు. వారి వెంట గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ తేలు నరేష్, వడ్ల గంగాధర్, గంట గంగరాజం, మహిపాల్ రెడ్డి, హరీష్, ఉమ్మడిరవి, తొట్ల మహేష్, నీలి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి పట్నాలలో పాల్గొన్న టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్

భీమారం, ప్రభాతవార్త



భీమారం మండలంలోని ఒడ్యాడ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైరి అంజయ్య గారి పిలుపు మేరకు శ్రీ మల్లికార్జున స్వామి వారి పట్నంలో పాల్గొన్న భీమరం మండల కాంగ్రెస్ పార్టీ పార్టీ అద్యక్షులు, టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి అశీర్వాదలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు బొమ్మెన ప్రశాంత్, చెక్కపెల్లి సంజీవ్, మార్కెట్ కమిటీ సభ్యులు సురకంటి రాజిరెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ భూరం అరుణ్, పుట్ట రాజేందర్ తదిరులు పాల్గొన్నారు..

## ఆయిల్ ఫామ్ పంటపై అవగాహన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



కోరుట్ల మండలంలోని జోగినిపల్లె గ్రామ పంచాయతీ వద్ద ఆయిల్ పామ్ పంట, ట్రైకోడెర్మా విరిడి యొక్క ఉపయోగాలు గురించి రైతులకు అగ్రి కల్చర్ ఏవో నాగమణి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ వాన కాలంలో ఆయిల్ ఫామ్ పంటనుసాగు చేయాలని ఆసక్తి ఉన్న రైతులు సంబంధిత హార్టికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ రజినీ వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ రజినీ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వైద్యుల సమయపాలన పాటించాలి

చిట్యాల, మార్చి 26, ప్రభాతవార్త

ప్రభుత్వ వైద్యులు సమయాపాలన పాటించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు చేశారు. డాక్టర్ సత్య నరేష్, సిహెచ్ఓ నరసయ్య, సూపర్వైజర్ వెంకటరమణమ్మ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కోరుట్ల మున్సిపాలిటీలో తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్ల మున్సిపాలిటీలో అదనపు కలెక్టర్ బి ఎస్. లత బుధవారం. ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 30వ తారీకు లోపు 25!! రాయితీతో ఎల్ఆర్ఎస్, 100!! ఇంటి పన్ను వసూలు, ట్రేడ్ లైసెన్స్ లను పూర్తి చేయాలని సూచించారు. పన్నుల వసూలు విషయంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ పనుల వసూల్లో చొరవ చూపాలని ఆదేశించారు. ఆమె వంట ఆర్డీవో జీవాకర్, మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, టిపిఓ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులున్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

మేడిపల్లి, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆదేశాల మేరకు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ గౌరవ ఆది శ్రీనివాస్ సూచనల మేరకు మేడిపల్లి మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు లీదీ అన్వర్ గార్ల ఆధ్వర్యంలో మండలంలోని కొండాపూర్ గ్రామంలో ముస్లిం సోదరులకు ఇఫ్తారు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రమా అధ్యక్షులు ముస్కేం జలంధర్ గౌడ్ చిట్యాల రాజేష్ కుంటా శంకర్ ఎండీ. ఫయీామ్ డప్పు ప్రేమ్ సాగర్ దుంపల శ్రీనాథ్ సుదభోయినా రాజేష్ ఎదులాపురం వేణు, గ్రామ యువకులు, ముస్లిం యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రంను తనిఖీ చేసిన కలెక్టర్

కొండమల్లేపల్లి,26మార్చి,ప్రభాతవార్త:



అధికారులు సమన్వయంతో పని చేసి పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు.బుధవారం కలెక్టర్ కొండ మల్లేపల్లి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న పదవతరగతి పరీక్ష కేంద్రను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రం చుట్టుపక్కల 144 సెక్షన్ అమలు చేసి,అన్ని జీరాక్స్ కేంద్రాలను మూసివేయించాలని ఎస్ఐ రామ్మూర్తికి సూచించారు.పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు త్రాగునీరు.ఓఆర్ఎస్ ప్యాకెట్లు,ప్రథమ చికిత్స,తదితర ఏర్పాట్లు చేయాలని అన్నారు.పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిండెంట్ ద్వారా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట దేవరకొండ ఏఎస్పీ మౌనిక,ఆర్డీవో రమణారెడ్డి,ఎంఈవో ఆర్.నాగేశ్వర్‌రావు, తదితరులు ఉన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

చండూరు,26మార్చి,ప్రభాతవార్త:

చండూరు మండల,పట్టణంలోని 52 మంది లబ్దిదారులకు మంజూరు అయిన కళ్యాణలక్ష్మి చెక్కులను బుధవారం తహసీల్దార్ దశరథ నాయక్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో చండూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోరిమి ఓంకారం, మార్కెట్ వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,ట్రస్మా జిల్లా అధ్యక్షులు డా.కోడి శ్రీనివాసులు, సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్, మాజీ సర్పంచు లు నల్లగంటి మల్లేశం, అబ్బనబోయిన లింగయ్య, బొమ్మర బోయిన సైదులు, భూతరాజు ఆంజ నేయులు, పడసన బోయిన యాదయ్య, కారింగు రామ్మూర్తి, భూతరాజు దశరథ, కడారి లక్ష్మణ్, ఇరిగి రాజు,మైపాల్‌రెడ్డి, జూలూరు వెంకటేశం, ఇరిగి వెంకటేశం,కన్నెబోయిన నాగరాజు,సంగేపు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

## లక్ష్మీ నరసింహ స్వామి వార్షికోత్సవ వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని ముత్యాల వాడలో గల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి 35 వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేక అర్చనలు, కళ్యాణం నిర్వ హించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈఉత్సవాలకు సహకరించిన యూత్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ వేణుగోపాల్, మాజీ ప్రధాని ప్రతినిధులు పుప్పాల ప్రభాకర్, నాయకులు, ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


## ఈద్గాలు నిర్వహిస్తున్న సానిటేషన్ పనుల పరిశీలన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పట్టణ శివారులోని ఈద్గాలలో నిర్వహిస్తున్న సానిటేషన్ పనులను మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈదుగాకు వచ్చే ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని దానిలో భాగంగానే ఈద్గా వద్ద అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ డీఈఈ, అధికారులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## ధర్మభిక్షం ఆశయ సాధనకు కృషి చేయాలి

మునుగోడు,26మార్చి,ప్రభాతవార్త:



భూమికోసం,భుక్తికోసం వెట్టిచాకిరీ విముక్తికోసం ఆనాడు నిజాంలకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజలకు అండగా నిలిచిన ధర్మభిక్షం ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకలు, మాజీ ఎంపిపి పోలగోని సత్యం అన్నారు.బుధవారం మునుగోడు మండల కేంద్రంలో తెలంగాణ సాయుధపోరాట యోధులు, దివంగత మాజీ ఎంపి బొమ్మగాని ధర్మభిక్షం 14వ వర్ధంతిని మండల గౌడ సంఘం,సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగా నూతన బస్టాండ్ వద్ద ఉన్న ధర్మభిక్షం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా,రెండు సార్లు ఎంపిగా పని చేసిన ధర్మభిక్షం చట్టసభల్లో పీడిత ప్రజల గొంతుకై వినిపించారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి జాజుల అంజయ్యగౌడ్,నకిరేకంటి యాదయ్యగౌడ్, మాదగోని రాజేష్‌గౌడ్,పోలగోని సైదులు,దేశిడి యాదయ్యగౌడ్,మారగోని అంజయ్య, జాజుల స్వామిగౌడ్, పంతంగి స్వామి,గజ్జెల బాలరాజు, బి.లాలు,దుబ్బ వెంకన్న,బండారు శంకర్,గోపగోని పాపయ్య,కట్కూరు లింగస్వామి,అంజి,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను,చదువుల్లో ఆటలలో ప్రోత్సాహం కల్పించాలి

**విద్యార్థుల వారికి ఇష్టమైన రంగాల్లో ప్రోత్సహించాలి**

**ఆల్ ఫోర్స్ విద్యా సంస్థలు అధినేత నరేందర్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



విద్యార్థులను చదువులలో ఆటలలో ప్రోత్స హించాలని ఆల్ఫార్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారువేడుకగా జగిత్యాల అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ విద్యానగర్, అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాల కృష్ణానగర్ "ల్యూమినస్" వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ..విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సా హం అందించాలని మరియు వారికి వివిధ పోటీ పరీక్షలలో పాల్గొనేందుకు ప్రోత్సా హం అందించి విజేతలుగా తీర్చిదిద్దాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. జగిత్యాల లోని ఒక ప్రైవేటు వేడుక మందిరంలో అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ , అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ వారు సంయుక్తంగా నిర్వహించిన "ల్యూమినస్" వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై నారు. సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రారంభానికి ముందు వారు చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వ హించి, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను వేడుకగా ప్రారంభించి విద్యార్థులకు శుభాభినం దనలు తెలియ జేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్ని రకాలుగా చేయూత నిస్తున్నామని మరియు తల్లి దండ్రుల ఆశయాలకు అనుగుణంగా పాఠశాల విద్యా విధానాలను అమలుపరుస్తూ విజయం పరంపరను ఇతర విద్యాసంస్థలకు దీటుగా కొనసాగిస్తూ విద్యారంగానికి మార్గ దర్శకంగా నిలుస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు వారి పిల్లలతో జాగ్రత్తగా వ్యవహరించాలని ముఖ్యంగా నేటి కాలంలో యువత బెట్టింగ్ యాప్ ల ద్వారా తీవ్రంగా నష్టపోవడమే కాకుండా ప్రాణాలను సైతం త్యాగం చేస్తున్నారని ఇది చాలా విచారకరమని తెలుపుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని లక్ష్యాలను సాధించే విధంగా కృషి చేసి అగ్రగామిగా ఉండేందుకు ఉత్సా హాన్ని ప్రదర్శించి ఉత్తమంగా ఉండాలని సూచించారు. వార్షిక ప్రణాళికలో భాగంగా పాఠశాల స్థాయిలో నిర్వహించినటువంటి వివిధ ప్రతిభా పాటవ పోటీలలో మరియు క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి రానున్న రోజుల్లో మరిన్ని అపూర్వ విజయాలను సొంతం చేసుకొని తల్లిదం డ్రులకు మంచి పేరు తీసుకురా వాలని ఆకాంక్షి ంచారు ..ఈ కార్యక్రమంలో పాఠ శాలల ప్రిన్సిపాల్, ఉపాధ్యా యులు, శ్రేయో భిలాషులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు ..వేడుకగా నిర్వహించి నటువంటి వార్షికోత్సవ సంబరాలు భాగంగా విద్యార్థుల ప్రదేశించి నటువంటి పలు సాంస్క ృతిక కార్యక్రమాలు నాటికలు ఆలోచింప చేయడమే కాకుండా మంత్రముగ్ధులను చేసింది



# జగిత్యాల వార్త



## స్త్రీ నిధి రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న జిల్లా ఆర్.యం.రాంనారాయణ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లాకు చెందిన స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ ఆర్యం రాం నారాయణకు బుధ వారం రోజున హైదరా బాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో మంత్రి వర్యులు సీతక్క చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి అవార్డు అందుకోవడం జరిగింది మెట్పల్లి మండలం కి చెందిన అసిస్టెంట్ మేనేజర్ గంగజల కూడా అవార్డును స్వీకరించడం జరిగింది ఈ కార్యక్రమంలోసెర్ప్ సి.ఇ. ఓ.దివ్య ఎస్.ఏన్ మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్ రెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారుఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్ ఎపిడి.చరణ్ దాస్ పలువురు ఎపియం లు సి.సింలు స్త్రినిది సిబ్బంది ఇంకా పలువురు అభినందనలు తెలిపారు.

## అట్ల స్వప్నను అభినందించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ భూపతి రజని

– అనుభవ్ 2025 లో విశేష ప్రదర్శన

అనుభవ్ 2025 లో హెచ్.ఎస్.ఎన్.సి. యూనివర్సిటీ ముంబయిలో పేపర్ ప్రెసెంటేషన్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కరీంనగర్ లో పీహెచ్‌డీ పరిశోధకురాలు అట్ల స్వప్న ను బుధవారం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. భూపతి రజని ప్రత్యేకంగా అభినందించారు. ఫిబ్రవరి 17 మరియు 18, 2025న హైదరాబాద్ సింధ్ నేషనల్ కాలేజీయేట్ ప్రభుత్వ యూనివర్సిటీ మరియు కిషిన్చంద్ చెల్లారం కాలేజ్ సంయుక్తంగా ముంబయిలోని చర్చ్ గేట్ క్యాంపస్‌లో నిర్వహించిన అనుభవ్ 2025 అనే జాతీయ స్థాయి పరిశోధనా ఫోరమ్‌లో అట్ల స్వప్న తన పరిశోధనా పత్రాన్ని సమర్పించారు.అట్ల స్వప్న "యోగ శాస్త్రాన్ని అభివృద్ధి చేయడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర: విద్యా రంగంలో ప్రయోజనాలు మరియు సవాళ్లు" అనే అంశంపై ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఆమె పరిశోధనలో సాంప్రదాయ యోగ విజ్ఞానాన్ని ఆధునిక సాంకేతికతతో ఏకం చేయడం పై దృష్టి సారించింది. ఈ పరిశోధన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, కరీంనగర్ ప్రొఫెసర్ డాక్టర్ బి. రాజని దేవి మార్గదర్శకత్వంలో అట్ల స్వప్న పరిశోధన విద్యా రంగంలో ఏ.ఐ. వినియోగం పై చూపిన అభ్యుదయ దృక్పథానికి విశేషంగా ప్రశంసలు లభించాయి. ఈ సందర్భంగా డా. జి. శ్రీనివాస్, డా. సతీష్ తదితరులు అట్ల స్వప్నను అభినందించారు. ఆమె తన పరిశోధన భవిష్యత్తులో యోగ శాస్త్రాన్ని శాస్త్రీయంగా సమర్థించడానికి మరియు కొత్త అవకాశాలను సృష్టించడానికి కీలకంగా మారనుంది.

## సిఈఐఆర్ పోర్టర్ ద్వారా సెల్‌ఫోన్ అందజేత

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామానికి చెందిన కురిమిండ్ల రవీందర్ తన రెడ్‌మీ ఫోన్ 03.08.2024 రోజున పోగొట్టుకున్నాడు. అదే రోజు రవీందర్ వీణవంక పోలీస్ స్టేషన్ లో సిబ్బందిని కలిసి సిఈఐఆర్ పోర్టర్ లో ధరఖాస్తు చేసుకోగా బుధవారం పోర్టర్ ద్వారా సెల్‌ఫోన్ ను రికవరి చేసి బాధితునికి అందజేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. అలాగే ఇప్పటి వరకు మూడు ఫోన్లను వీణవంక పోలీస్ స్టేషన్ లో అందజేయడం జరిగిందని, ఎవరైనా బాధితులు వారి సెల్‌ఫోన్ లను పోగొట్టుకున్నట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్ లో ధరఖాస్తు చేసుకోవాలని ఎస్ఐ తెలిపారు.

## అంగన్వాడి టీచర్లకు అవగాహన సదస్సు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టనం లో జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికార కేంద్ర బృందం అంగన్వాడి టీచర్ల కి ట్రైనింగ్ మరియు కెపాసిటీ బిల్డింగ్ అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ హక్కులు, లింగ సమానత్వం, ఆర్థిక అక్షరాస్యత మరియు కమ్యూనిటీ మొబిలైజేషన్ ,అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బోనగిరి నరేష్ జిల్లా సంక్షేమ అధికారి మమత జగిత్యాల సిడిపిఓ, జగిత్యాల ప్రాజెక్టు సూపర్వైజర్స్, పోషణ్ అభియాన్ డిస్టిక్ కో ఆర్డినేటర్ మధు, బ్లాక్ కోఆర్డినేటర్ లక్ష్మణ్ జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం , అశ్విని డిస్టిక్ కమిషన్ కోఆర్డినేటర్, జెండర్ స్పెషలిస్ట్ స్వప్న,గౌతమి, అకౌంటెంట్ నరేష్. జగిత్యాల ప్రాజెక్ట్ అంగన్వాడీ టీచర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యులుగా న్యాయవాది ఆల్లె వనిత

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది అల్లే(పుప్పాల) వనిత గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న న్యాయ మరియు సామాజిక సేవకు గుర్తింపుగా జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యులుగా నియామకం అయ్యారు.జీ వో ఎం ఎస్ నెంబర్198 (లా(ఎల్ ఏజె హోమ్ కోర్ట్స్ ఏ1) డిపార్ట్మెంట్ ) ప్రకారం వనిత ను జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర లీగల్ అఫైర్స్,లెజిస్లేటివ్ అఫైర్స్ జస్టిస్ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు.వనిత ఇట్టి పదవిలో రెండు సంవత్సరాలు కొనసాగనున్నారు.ఈ సందర్భంగా అడ్వకేట్ వనిత మాట్లాడుతూ ప్రభుత్వం తనను జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యురాలుగా నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.పేద ప్రజలకు న్యాయ,సామాజిక సేవలు అందివ్వడమే ధ్యేయంగా పని చేస్తానని ఆమె తెలిపారు.మహిళలకు స్ఫూర్తిగా నిలిచిన న్యాయవాది వనితను పలువురు న్యాయవాదులు, ప్రముఖులు అభినందించారు.

## నారాయణ పాఠశాలలో అమ్మానాన్నలకు వందనం కార్యక్రమం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పట్టణంలోని అరవింద్‌నగర్ లో గల నారాయణ పాఠశాలలో అమ్మ నాన్నలకు వందనం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల్‌రెడ్డి కరీంనగర్ జోన్ ఏజీఎం చైతన్య రావు, ఆర్ఐ సత్యం రావు ప్రత్యేక అతిథులుగా విచ్చేశారు. ప్రిన్సిపల్ ప్రకాష్ మాట్లాడుతూ సమాజంలో విద్యార్థుల భవిష్యత్తుకు గురు



వులతో పాటు తల్లిదండ్రుల బాధ్యతను గుర్తుకు చేస్తూ ఈ రోజుల్లో సమా జంలో ఉమ్మడి కుటుంబం యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ ఈ కార్యక్రమానికి వచ్చిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు ఇందులో భాగంగా తల్లిదండ్రులు తమ ఆనందోత్సా హాలను వ్యక్తపరిచారు కార్యక్రమం లో అకాడమీక్ డీన్ మనోజ్ , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## డి ఇ ఓ ఆకస్మిక సందర్శన

వీర్నపల్లి ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో పదోవ తరగతి వార్షిక పరీక్షలు నడుస్తున్న దృష్ట్యా మధ్యాహ్నం పూట తరగతులు నడుస్తున్న వివరాలు అడిగి తెలుసున్నారు జెడ్పి హెచ్ ఎస్ వీర్నపల్లి పాఠశాల ను డి ఇ ఓ జనార్ధన్ రావు బుధవారం రోజు ఆకస్మికంగా సందర్శిం చారు ఇ సందర్బంగా పాఠశామధ్యాహ్న భోజనం వివరాలు, మండల వనరుల కేంద్రం వివరాలను స్థానిక ఉపాధ్యాయుల ను అడిగి తెలుసుకున్నారు,ఎస్ ఎస్ సి పరీక్ష కేంద్రం వివరాలు,ఏర్పాట్లు ఎలా వున్నాయని వాకబు చేశారు,ఎలాంటి ఆవంచనీయ సంఘటన జరుగకుండా చూడాలని కొన్ని సూచనలు చేస్తూ సి సి కెమెరాలను పరిశీలించడం జరిగింది వేసవి దృష్ట్యా విద్యార్థుల కు తాగు నీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు ఎం ఇ ఓ శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉన్నారు



## ఎఐటియుసిలో చేరికలు

గోదావరిఖని, ప్రభాతవార్త:




సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్‌లో పని చేస్తున్న పలువురు కార్మికులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసిలో చేరారు. బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన చేరికల కార్యక్రమంలో వారికి యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు ఎఐటియుసి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో ఎఐటియుసి యూనియన్ చరిత్ర కలిగిన యూనియన్ అని, ఎంతో మంది నాయకులు తమ జీవితాలను, ప్రాణాలను త్యాగం చేసి కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేశారని తెలిపారు. సింగరేణిలో నేడు కార్మిక వర్గం అనుభవిస్తున్న అనేక హక్కులు ఎఐటియుసి పోరాటం వల్లనే సాధ్యమయ్యాయని అన్నారు. కార్మిక వర్గ సంక్షేమం కోసం పోరాటం చేయకుండా ప్రభుత్వ పాలకులు, యాజమాన్యాలు హక్కులు అమలు చేయరని, కార్మిక వర్గ హక్కుల సాధనలో ఎఐటియుసి ముందుంటుందని వారు తెలిపారు. ఎఐటియుసి సివిల్ డిపార్ట్మెంట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్‌లో చేరిన వారిలో సంధ్యారాణి, మంథని సతీష్ కుమార్, వేల్పుల రమేశ్, అవగాని పద్మలు పాల్గొనగా, సివిల్ డిపార్ట్మెంట్ ఎఐటియుసి నాయకులు ఆకునూరి శంకరయ్య, బిట్టి వెంకటేశ్వర్లు, అటికేటి రాజు, జెరిపోతుల దేవయ్య, మేకల లింగయ్య, తోట మల్లేష్, బొల్లి శ్రీనివాస్, దొడ్డుపల్లి సమ్మయ్య, దొరగండ్ల మల్లయ్య, సిపిఐ నాయకులు గౌతం గోవర్ధన్, తాళ్ళపల్లి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కోన కార్పస్ మొక్కలపై ప్రభుత్వ నిర్ణయంపై హర్షిస్తున్నాం

ఏం డి రైసుద్దీన్

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:

పర్యావరణానికి హాని కలిగించే కోణా కార్పస్ మొక్కలను సత్వరమే




తొలగించాల్సిందిగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రభుత్వానికి సూచన చేసిన నేపథ్యంలో.. టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఎండి రైసోద్దిన్ మాట్లాడారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హరితహారం పేరుతో పక్షులు కూడా వాలని కోన కార్పస్ మొక్కలను జాతీయ రహదారి డివైడర్ ల పై విరివిగా పెంచారని, దీనిపై ఆందోళన వ్యక్తం చేసిన టిపిసిసి సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ అప్పట్లో స్థానిక పాలకవర్గాన్ని హెచ్చరిస్తూ.. కోన కార్పస్ మొక్కల నుండి విడుదలయ్యే కార్బన్ డయాక్సైడ్ మూలంగా ప్రజలలో తీవ్రమైన శ్వాస కోస ఇబ్బందులు తలెత్తి, ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదముందని, ప్రపంచ దేశాలు సైతం ఈ మొక్కలను నిషేధించారని, పర్యావరణానికి హాని కలిగించే ఈ మొక్కలను నిర్మూలించాలని కొమిరెడ్డి కరంచంద్ అప్పటి పాలకవర్గాన్ని డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజల శ్రేయస్సు కోరే ప్రస్తుత ప్రభుత్వం కోన కార్పస్ మొక్కలను తొలగించాలని నిర్ణయించడం హర్షించదగ్గ పరిణామని ఆనందం వ్యక్తం చేస్తూ.. కోణార్పస్ మొక్కల పెంపకాన్ని మొదటినుంచి వ్యతిరేకిస్తున్న కొమిరెడ్డి కరంచంద్ చిత్రపటానికి ఈ సందర్భంగా పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది ఎలుముల రాంబాబు, కాజా అజీమ్, న్యాయవాది కొమిరెడ్డి శేషు, వేణు, చిదుగు కృష్ణ, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పెంట ప్రణయ్, పట్టణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంఘ గంగాధర్, ఎస్సీ సెల్ మాజీ టౌన్ ప్రెసిడెంట్ బర్ల వంశీ, టీపీసీసీ ఫిషరీస్ డి ఎఫ్ సి ఎస్ పల్లికొండ ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ తైసిన్ మండల అధికార ప్రతినిధి కంతి హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వారసంత వేలం వివరాలు వెల్లడి

రామగిరి ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీకి సంబంధించిన 2025 -2026సం. నకు వారసంత వేలము గ్రామ పంచాయతీ పన్నూర్ కార్యాలయం ఆవరణలో 28.03.2025 న 10:30 గంటలకు బహిరంగ వేళము జరుపబడునని పంచాయతీ కార్యదర్శి ప్రేమలత ఒక ప్రకటన ద్వారా తెలిపారు.వేలములో పాల్గొనే వారు ఈ కింది షరతులు నిబంధనలకు లోబడి వేలంలో పాల్గొనవచ్చన్నారు. ఇట్టి కాంట్రాక్టు గడువు 12 నెలలు అనగా 01.04.2025 నుండి 31.03.2026 వరకు అమలులో ఉండునన్నారు.వేలంనకు డిపాజిట్ వారసంత రూపాయలు 15000/ గ్రామ ప్రత్యేక అధికారి/ గ్రామ పంచాయతీ కార్యదర్శి పన్నూరు గారల పేరున దీ.దీ. నగదు వేలంనకు గంట ముందు అందజేసిన వారు మాత్రమే వేలం పాటలో పాల్గొనుటకు పాట పాడుటకు హక్కు ఉండును అని తెలిపారు. సీబారైనా కాంట్రాక్టు దారుని డిపాజిట్లు గ్రామ పంచాయతీ నిధికి జమ చేయబడును. సేబారా కాని పాటా దారుల డిపాజిట్లు తిరిగి ఇవ్వబడును.వేలంలో పాల్గొను వారు గతంలో హోరాజులు బాపతివి మరియు గ్రామ పంచాయతీ ఇతర బకాయిదారునిగా ఉండకూడదు.బీడ్ అమోంట్ నుంచి 50!! వేలం పాడిన రోజే గ్రామ పంచాయతీ కి జామచేయవలెను ,మిగతా మొత్తము రెండు ఇన్స్టాల్మెంట్ లుగా జమాచేయవలెను మరియు 2 పోస్ట్ డేటెడ్ మూడు చెక్కులు తేదీలు వేసి ఇవ్వగలరు.సేబారం మొత్తము చెల్లించిన తదుపరి కాంట్రాక్టర్ గారునకు గ్రామ పంచాయతీ నుంచి అనుమతి పత్రం ఇవ్వబడును. ఒకవేళ చెల్లించని యెడల కాంట్రాక్టు రద్దు పరిచి తిరిగి వేలం నిర్వహించబడును.వారసంతలో నీటి సదుపాయం మరియు మరుగు దొడ్ల శుభ్రత కాంట్రాక్టు దారుడు చూసుకోవలెను.నెలసరికి కిస్తీలు అగ్రిమెంట్ నిర్ణయించిన తేదీ ప్రకారం చెల్లించనిచో అట్టి కాంట్రాక్టు రద్దు పరచబడును.ఏ కారణం చూపకుండా వేలం వాయిదా చేయు, రద్దు చేయు అధికారం కార్యనిర్వహణ అధికారి గారికి ఉండును.వేలంలో పాల్గొని వారు ప్రకటనలో చూపబడిన షరతులే కాకుండా హర్రాజు షరతులకు లోబడి వేలంలో పాల్గొనవలెను.గుత్తేదారు తటస్తించు ఆర్థిక నష్టమునకు గ్రామ పంచాయతీకి ఎలాంటి సంబంధం లేదు.గుత్తేదారు నిర్ణయాల వలన ప్రతి రోజు వారసంతలు వసూలు చేయు ఫీజు వసూలు చేయనిచో అట్టిదానికి గ్రామ పంచాయతీ బాధ్యత వహించదు.వారసంత యందు వసూలు చేయు చిట్టీల బుక్ ప్రింటింగ్ చేయించి గ్రామ పంచాయతీ నుండి ఆమోద ముద్ర పొంది చిట్టీలు ఇవ్వవలెను.గత సంవత్సరము వసూలు చేసిన రేట్లు మాత్రమే వసూలు చేయవలెను.గ్రామ పంచాయతీ పన్నూరు పరిధిలో గల వ్యక్తులు మాత్రమే వేలంలో పాల్గొనుటకు టకు అర్హులు.తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టము 2018 లోని వేలం నిబంధనలను పాటించవలెను.పాట విధానం రూపాయిలు 1000/ నుండి 5000/ వరకు పలుకబడును.వేలం లో పాల్గొని వారు ఉ 8:00 నుండి 10:30 వరకు డిపాజిట్ నగదు రూపం లో చెల్లించి పాల్గొనగలరని ఆమె పేర్కొన్నారు.

## వీర్నపల్లిలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

వీర్నపల్లి ప్రభాత వార్త:

వీర్నపల్లి మండల కేంద్రంలోని యాదవ సంఘంలో బుధవారం రోజు జై బాపు జై భీమ్, జై సంవిదాన్ అభియాన్ కార్యక్రమన్ని వీర్నపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సన్నాహక సమావేశంలో పాల్గొన్న సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దొమ్మటి నర్సయ్య, జిల్లా ఇంచార్జి జవిద్, వీర్నపల్లి మండల కోర్డినేటర్ పి లింగారెడ్డి హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమన్ని మండలంలోని ప్రతి గ్రామంలో తెలిసేలా చేయాలనీ రాబోయే స్థానిక ఎన్నికల వరకు ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేసేలా కార్యక్రమలను ఏర్పాటు చేసుకుంటూ సంవత్సరం ఆరు నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ రాష్టంలో ప్రజల అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించాలని మాట్లాడారు మండల ఏ ఎం సి చైర్మన్ రాములు నాయక్, వైస్ చైర్మన్ లెంకల లక్ష్మన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంగు తిరుపతి,గ్రామశాఖ అధ్యక్షులు పెడతానపెల్లి చంద్రమోళి,వీర్నపల్లి మాజీ సర్పంచ్ పాటి దినకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మదన్, నక్క శ్రీను,నందగిరి శ్రీనివాస్,బాబాయి చెరువు గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా సంతోష్, గంగాధరి దేవానందం, సంజీవ్, సామల్ల సతీష్, భూక్య సంతోష్ నాయక్,దార్ల తిరుపతి, మల్లారపు చంద్రయ్య, రాకేష్, శివరామకృష్ణ,మండేపల్లి రవి, గుగులోతు హరిలాల్ మండల అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు







## ప్రధానమంత్రి ఇంటర్న్షిప్ పథకం ( పీఏంఐఎస్ ) లో చేరండి

### ప్రిన్సిపాల్

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రధానమంత్రి ఇంటర్న్షిప్ పథకం "రెండవ దశ"లో చేరడానికి అర్హత గల విద్యార్థులు వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య సూచించారు. కళాశాలలో బుధవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు ఇంటర్మీడియట్, డిగ్రీ,ఐటిఐ, పాలిటెక్నిక్ వంటి కోర్సులు పూర్తి చేసిన వారు ఈ పథకంలో చేరటానికి అర్హులని,అర్హత గల అభ్యర్థులకు నెలకు 5 వేల రూపాయల చొప్పున 12 నెలల పాటు నెలవారీగా భత్యంను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విద్యార్థినీ, విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. అభ్యర్థుల వయస్సు 21 సంవత్సరాల నుంచి 24 సంవత్సరాల మధ్య ఉండాలని, రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ఈ నెల 31 వరకు ప్రభుత్వం గడువు ఇచ్చిందని స్పష్టం చేశారు. ఎంపికైన అభ్యర్థులకు దాదాపు 6 నెలల పాటు శిక్షణ ఉంటుందని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు.కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు అర్హత గల అభ్యర్థులు ఈ పథకంలో వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెచ్ ఓ డి ఏ.మనోజ్ కుమార్ లతోపాటు లెక్చరర్లు గట్టయ్య,శ్రీకాంత్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రెండు రోజుల శిక్షణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. ప్రిన్సిపాల్ విజయలక్షి ౖ అధ్యక్షతన డీగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్య క్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు మరియు, ఉద్యోగ పరీక్షలకు ఇటువంటి శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులలో ఆలోచన శక్తి, నైపుణ్యాలు పెంపొందుతాయని మరియు విద్యార్థులలో నైపుణ్యం, కచ్చితత్వం, పెరుగుతుందని పేర్కొన్నారు. రిసోర్స్ పర్సన్స్ నిశాంత్ కుమార్ విద్యార్థులకు ఆప్టిట్యూడ్ రీజనింగ్ పైన షార్ట్ కట్ మెథడ్స్, ప్రాబ్లమ్ సొలవింగ్ వంటి వాటి పైన శిక్షణ అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనార్టీ సమాధుల స్థలంపై స్పందించడం హర్షణీయం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో మైనార్టీ సమాధుల స్థలాల కేటాయింపుపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గళం విప్పడం హర్శించనియమని జగిత్యాల నియోజక వర్గం పాస్టర్స్ ఇవంజలిస్టుల బాధ్యులు పేర్కొన్నారు.బుధవారం ప్రెస్ నోట్ విడుదల చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో క్రైస్తవుల కోసం సమాధుల స్థలాలు కేటాయిం చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా జగిత్యాల నియోజక వర్గంలో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమాధుల స్థలంపై కూడా ఎమ్మెల్యే దృష్టి సారించి,సమాధుల స్థలం ఇప్పించాలని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు...

# ఘనంగా ఫ్యామిలీ బ్లిస్ కార్యక్రమం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలోని నారాయణ పాఠశాలలో ఫ్యామిలీ బ్లిస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు తమ తమ తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి వారి గొప్పతనాన్ని వివరించారు. అనంతరం ప్రిన్సిపాల్ జీమోల్ మాట్లాడుతూ జిఎం గోపాల్ రెడ్డి గారు, డిజిఎం వెంకటరమణారెడ్డి గారు ఆదేశాలు నారాయణ విద్యాసంస్థలు చదువుతోపాటు తల్లిదండ్రుల ప్రాముఖ్యతను తెలిపే విధంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సత్యం రావు గారు కోఆర్డినేటర్స్ ప్రవీణ్ అకాడమిక్ డీన్ మహేష్ ఏవో రాజేశం పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ బ్యాంకు తరహాలో అర్బన్ బ్యాంకు సేవలు

సిరిసిల్ల టౌన్,ప్రభాత వార్త



అర్బన్ బ్యాంక్ వినియోగదారులకు జాతీయ బ్యాంక్ తరహాలో సేవలు అందిస్తామని అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాపల్లి లక్ష్మీ ౣనారాయణ అన్నారు. బుధవారం సిరిసిల్ల పద్మశాలి సంఘ భవనం లో బ్యాంక్ అర్ధ సంవత్సర మహా సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాపెల్లి లక్షి ౣ నారారాయణ మాట్లాడుతూ , సభ్యుల సహకారం తో బ్యాంక్ సేవలను విస్తరిస్తామని పేర్కొన్నారు. వినియోగదారులకు జాతీయ బ్యాంక్ ల మాదిరిగా ఆధునిక సేవ లను ప్రణాళిక బద్ధంగా అందిస్తామన్నారు. డిపాడిట్ ల పై బ్యాంక్ అత్యధిక వడ్డీ అందిస్తుందని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సభ్యుల సహకారం తోనే సిరిసిల్ల బ్యాంక్ కు లాభాల బాటలో నడుస్తుందని బ్యాంక్ అధ్యక్షులు రాపెల్లి లక్షి ౣ నారారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అడ్డగట్ల మురళి, డైరెక్టర్లు గుడ్ల సత్య నందం, చొప్పదండి ప్రమోద్, పాటి కుమార్ రాజు,బూర రాజు, వేముల సుక్కమ్మ, అడ్డగట్ల దేవదాస్, ఏనుగుందుల శంకర్, వలుస హరిణి, పత్తిపాక సురేష్, కోడం సంజీవ్, సిఈవో పత్తిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చలి వేంద్రం ప్రారంభం

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త



తంగళ్ళపల్లి మండలం మండే పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని పంచాయతీ సెక్రెటరీ ప్రశాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ప్రశాంత్,ఫిషరీష్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆసని మహిపాల్ రెడ్డి,దుర్గ రెడ్డి,చందు,కడారి రామ్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు..

# సిసి రోడ్ పనులకు నిధులు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

.ముస్తాబాద్ మార్చ్ 26,ప్రభాత వార్త



ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దోనుకుల కొండయ్య ఆధ్వర్యంలో గ్రామంలోని పలు కాలనీలో సిసి రోడ్ నిర్మాణ పనులను గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు. కాంగ్రెస్ నాయకులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మద్దికుంట గ్రామానికి కాంగ్రెస్ నాయకులు సహకారంతో ఈజీఎస్ పథకం ద్వారా సిసి రోడ్లు మంజూరు చేసిన నాయకులకు ప్రజాప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దొనుకుల కొండయ్య. ఏఎంసి డైరెక్టర్ కదిరే సత్య గౌడ్.మాజీ సర్పంచ్ లు కర్నాల కళ అనిల్. సురభి రమణ రాజు. మాజీ ఉప సర్పంచ్ కదిరే భూమయ్య. గ్రామ పురోహితులు మెట్టు రామశర్మ. గ్రామ కార్యదర్శి లక్ష్మ్మణ్ .వివిధ పార్టీ నాయకులు తిరుపతి నరేష్ గౌడ్ మధు వెంకటేష్ మహేష్ శ్రీనివాస్ మల్లేష్ నర్సింలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

.తంగళ్ళపల్లి,ప్రభాత వార్త



తంగళ్లపల్లి మండలం రామన్నపల్లె,రాళ్ల పేట,మండేపల్లి గ్రామాల్లో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం కన్న వందరేట్లు ఎక్కువగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంజూరు అవుతున్నాయన్నారు. ఖరీదైన వైద్యం చేయించుకోలేని నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ బాసటగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ చెక్కుల మంజూరుకు కృషి చేసిన సిఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కేకే మహేందర్ రెడ్డి,ప్రవీణ్ జే టోనీ లకు లబ్ధిదారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్,కటకం రాజు,జిల్లా ఫిషరీస్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్,గ్రామ శాఖ అధ్యక్షులు ఆత్మకూరు నాగరాజు,ఆసాని మహిపాల్ రెడ్డి,గనాది కిషన్,యూత్ అధ్యక్షులు మందాటి రమేష్,సంపత్,నక్క రవి,గొర్రె రాజు,గుండి శ్రీనివాస్, దుర్గారెడ్డి,చందు,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇక్బాల్, సేవాదల్ అధ్యక్షులు షేక్ బాబోలి,చందు,ఇల్లందుల శంకర్, కొంకటి మహేష్ లు తదితరులు పాల్గొన్నారు..

# సహకార సంఘాల కొన సాగింపుకు కోర్టు ఉత్తర్వులు

ఇల్లంతకుంట్ట,ప్రభాత వార్త



ఇల్లంతకుంట మండల కేంద్రముతో పాటు గాలిపెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కొన సాగింపు కోసం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినట్లు అధ్యక్షులు తిరుపతి రెడ్డి, అనంత రెడ్డి లు మంగళవారం పేర్కొన్నారు. గత కొద్ది రోజుల క్రితం పాలక వర్గాన్ని పక్కకు పెట్టి ఇంచార్జ లను ప్రభుత్వం నియమించిన దృష్ట్యా రెండు సంఘాల పాలక వర్గాలు కోర్టు ను ఆశ్రయించారు. ప్రభుత్వం పొడగించిన సమయం వరకు పాలక వర్గం కొనసాగాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారన్నారు.




# పేరుకే కేటీఆర్ సేన గుర్తింపు లేని సభ్యత్వం

ముస్తాబాద్ మార్చ్ 26 ,ప్రభాత వార్త



రాజన్న సిరిసిల్ల ముస్తాబాద్ మండలం కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మెరుగు అంజా గౌడ్ ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్ పలుసార్లు గతంలో కేటీఆర్ సేన లేనేలేదు.. ఆ పేరు అనే ప్రస్తావన సభ్యత్వం లేని అని అనుమానం చెప్పారని బిజెపి నాయకులు గుర్తు చేశారు.. పేరుకే కేటీఆర్ సేన చేసేవాన్ని రియల్ ఎస్టేట్ దందాలు అస్సలు కేటీఆర్ పేరు మీద సైన్యం, సేన, అనే టీమ్ లు ఎవి లేవు అలాంటివి వాటితో నాకు సంబధం లేదు అని స్వయంగా కేటీఆర్ గతంలో ప్రకటించారు. అయిన ఒకప్పుడు కేకే సేన ఇప్పుడు కేటీఆర్ సేన పేరుతో కొందరు గుర్తింపు లేని వ్యక్తులు చలామణి అవుతున్నారు వారి వ్యక్తిగత సంపాదన, దందాలు అప్పుడేమో కేటీఆర్ ను గాడిద మీద ఊరేగింపు చేసి రాక్షసుడు అన్నావ్ నాడు ఆ రాక్షసుడు దేవుడు ఎలా అయ్యాడు? అని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ప్రశ్నించారు ? మీకు మీ పార్టీ బిఆర్ఎస్ లేదా టిఆర్ఎస్ అని చెప్పుకొని తిరిగే దమ్ము లేక ఇలా సేన ల పేరిట పబ్లిసిటీ కోసం, వెక్కిలి చేష్టలు చేస్తే అన్నీ రాజకీయ పార్టీలు మీ యొక్క వ్యవహార శైలిని గమనిస్తున్నాయి. దమ్మంటే కేటీఆర్ సేన నిజమే అని కేటీఆర్ అంగిరిస్తడా ? అని తెలపాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి మీస సంజీవ్ మండల ప్రధాన కార్యదర్శులు సొల్ల క్రాంతి కుమార్,బాధ నరేష్, చిట్నేని శ్రీనివాస రావు, మేంగని మహేందర్, గుండవెని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలు స్వీయ రక్షణపై అవగాహనా కలిగివుండాలి

,వీర్నపల్లి ప్రభాత వార్త

వీర్నపల్లి మండలంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో బుధవారం రోజు మహిళ శిశు సంక్షేమ శాఖ,జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు భేటీ బాచో భేటీ పడవో కార్యక్రమంలో భాగంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై విద్యార్టినిలకు అవగాహనా కల్పించి అత్యవసర సమయాల్లో స్వీయ రక్షణ కొరకు సంప్రదించే హెల్ప్ లైన్ నెంబర్లను 100,1098,1930 తెలిపారు శివీదిళీవీ చట్టం గురించి మహిళా సాధికారత కోఆర్డినేటర్ రోజా విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది,యువత మొబైల్స్ ఎక్కువ వాడడం వల్ల వివిధ రకాలైన సైబర్ వలలో పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున మొబైల్ కి దూరంగా ఉండాలని. వివిధ రకాల వ్యసనాలకు గురికావడం వలన మానసిక ఒత్తిడి లను ఎదుర్కొంటున్నారని అలా కాకుండా విద్యార్థులు స్వీయ క్రమశిక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత తో మెలగాలని, విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఉన్నత స్థాయి చదువులు అభ్యసించాలని, ఉన్నతంగా ఉండాలని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు,సరిత,ప్రతాప్ కుమార్, రవి,రామస్వామి మరియు జనరల్ స్పెషలిస్ట్ దేవిక, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# కొత్త గ్రామపంచాయతీలలో రేషన్ షాపులు ఏర్పాటు చేయాలి

**కొత్త పంచాయితీలను రెవెన్యూ గ్రామాలుగా ఏర్పాటు చేయాలి**

**రేషన్ షాపులు సైతం ఏర్పాటు చేయాలి**

**శాసన మండలిలో మాట్లాడిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం తండాలను,ఇతర పల్లెలను గ్రామ పంచాయతీలుగా నూతనంగా ఏర్పాటు చేసిన వాటిని రెవెన్యూ గ్రామాలుగా గుర్తించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వానికి, రెవెన్యూ శాఖ కు సూచించారు. బుధవారం జీవన్ రెడ్డి శాసన మండలిలో ఈ అంశాన్ని గూర్చి మాట్లాడారు.గతంలో కొత్త గ్రామపంచాయతీలుగా ఏర్పడ్డ వాటితో పాటు గత ప్రభుత్వం తండాలను కొత్తగా గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసినప్పటికి భూముల హద్దులు, సర్వే నంబర్ల వారీగా పట్టా భూముల విషయం గూర్చి జిల్లా రెవెన్యూ శాఖ పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టకపోవడంతో కొత్త పంచాయితీలకు ఆదాయం రావడం లేదని వివరించారు. భూముల క్రయ, విక్రయాలు రైతులు చేసినప్పుడు ఆదాయం పాత పంచాయతీ లకే వెళ్తుం దని ఆందోళన వ్యక్తం చేశారు.రెవెన్యూ శాఖ ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని కొత్త పంచాయతీలోని భూముల సర్వే నంబర్లను డిలీమిటేషన్ చేసి రెవెన్యూ గ్రామాలుగా గుర్తిస్తే రెవెన్యూ పరంగా ఆదాయం కొత్త పంచాయతీలకు వస్తుందని ఈ దిశలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాలని జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని, రెవెన్యూ శాఖ మంత్రిని కోరారు.గతంలో ఏర్పడ్డ వాటితో పాటు బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన నూతన గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామాలుగా ఏర్పాటు చేసి వాటికీ ఆదాయం మార్గాలు చూపాలని జీవన్ రెడ్డి సూచించారు. అంతే కాకుండా కొత్తగా ఏర్పాటైనా గ్రామపంచాయతీ ల్లో రేషన్ షాపులు ఏర్పాటు చేయకపోవడంతో ఇంకా రేషన్ సరుకుల కోసం పక్కనున్న పాత పంచాయతీలకే ప్రజలు వెళ్తున్నారని జీవన్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. పరిపాలన సౌలభ్యం కోసమే నూతన గ్రామపంచాయతీ లు ఏర్పాటు చేసినప్పటికి మోలిక సౌకర్యాలతో పాటు అభివృద్ధి, ఆదాయ మార్గాలు ప్రభుత్వం చూపించాల్సిన అవసరం ఉందన్నారు.రెవెన్యూ గ్రామాలుగా కానీ, రేషన్ షాపులు లేని గ్రామపంచాయతీలను ప్రభుత్వం గుర్తించి వెంటనే రెవిన్యూ గ్రామాలు, రేషన్ షాపులు ఏర్పాటు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ శాఖకు తగు చర్యలు చేపట్టే విధంగా ఆదేశాలు ఇవ్వాలని జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.జగిత్యాల మునిపాలిటీ పరిధి విస్తరణలో భాగంగా సమీపంలోనీ నర్సింగాపూర్ గ్రామంలోని సర్వేనంబర్లు 420,421,437,నూకపల్లి గ్రామంలోని సర్వే నంబర్లను జగిత్యాల మున్సిపాలిటీలో కలపాలని జీవన్ రెడ్డి మండలిలో మాట్లాడుతూ ప్రభుత్వానికి సూచించారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య

**- పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ముత్తారంలో కలెక్టర్ పర్యటన**

ముత్తారం, ప్రభాతవార్త.



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య, సౌకర్యాలు, నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ముత్తారం మండలంలో బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పర్యటించారు. ఈ సందర్భంగా దరియాపూర్ మోడల్ స్కూల్, కళాశాల, మండల తహశీల్దార్ కార్యాలయంను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ మాట్లాడుతూ భూసేకరణ పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ఆన్‌లైన్ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అధికారులకు సూచనలు చేశారు. రెవెన్యూ అధికారులు విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం దరియాపూర్ మోడల్ స్కూల్, పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. మోడల్ స్కూల్ వసతి గృహాన్ని సందర్శించి, పిల్లల డార్మెంటరీ, భోజనశాల, వంట గదిని పరిశీలించారు. పిల్లలకు అందుతున్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ముత్తారం ఎంపిడిఓ సురేష్, ఎంపిఓ గోవర్ధన్, ప్రిన్సిపల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చొప్పరి సదానందం, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# పోలీసులకు దైనందిన జీవనంలో క్రీడలు తప్పని సరి

**- వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి**

వేములవాడ, ప్రభాతవార్త.



విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉంటూ మానసిక, శారీరక ఒత్తిళ్లకు గురయ్యే పోలీసులకు దైనందిన జీవనంలో క్రీడలు తప్పనిసరి అని వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నారు. పోలీసు అధికారులు, సిబ్బందిలో ఒత్తిడిని తగ్గించి, వారు శారీరక, మానసిక దృఢత్వం పెంపొందించాలనే లక్ష్యంతో వేములవాడ పట్టణంలోని సబ్ డివిజన్ కార్యాలయంలో ఎఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక షటిల్ కోర్టు ఏర్పాటు చేశారు. ఈ కోర్టును బుధవారం రాత్రి సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో కలిసి ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు కాసేపు షటిల్ ఆడుతూ అధికారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఎఎస్పీ మాట్లాడుతూ 24/7 విధులు నిర్వర్తిస్తున్న పోలీసు అధికారులకు కాస్త ఉపశమనం కలిగించడంతోపాటు అధికారుల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పాలనే ప్రధాన ఉద్దేశ్యంతో ఈ కోర్టును ఏర్పాటు చేయడం జరిగిందని, సబ్ డివిజన్ పరిధిలోని అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, మానసిక ప్రశాంతతను పొందాలని సూచించారు. అనంతరం పలువురు పోలీసు అధికారులు మాట్లాడుతూ తమ ఆరోగ్య పరిస్థితులు, శారీరక, మానసిక ధృక్పథాన్ని దృష్టిలో ఉంచుకొని షటిల్ కోర్టు ఏర్పాటుకు కృషి చేసిన ఎఎస్పీ శేషాద్రిని రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు వీర ప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఎస్ఐలు మారుతి, రమేష్, అంజయ్య, అశోక్, పృథ్వీధర్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి తదితరులున్నారు.

# రాజన్నను దర్శించుకున్న బిసి కమిషన్ చైర్మన్, సభ్యులు

వేములవాడ, ప్రభాతవార్త.

రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జీ నిరంజన్, సభ్యులు రాపోలు జయ ప్రకాష్, తిరుమల గిరి సురేందర్, రంగు బాలల లక్ష్మి బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్, సభ్యులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంరం ఈవో వినోద్ రెడ్డి వారికి ప్రసాదం అందజేశారు. అనంతరం చైర్మన్, సభ్యులకు ఆలయ అర్చకులు ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమాధికారి రాజమనోహర్ రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలుకు పటిష్ట కార్యాచరణ

**-అదనపు కలెక్టర్ డి.వేణు -ధాన్యం కొనుగోలుపై రివ్యూ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలో యాసంగి మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్ డి.వేణు ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోళ్ళ ప్రారంభించేందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మోళిక సదుపాయాలు ఉండేటట్లుగా చూసుకోవాలని అన్నారు. నిర్దేశిత నాణ్యత ప్రమాణాలకు లోబడి కొనుగోళ్ళు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని, ఎట్టి పరిస్థితులలో కేటాయించని రైస్ మిల్లులకు ధాన్యం సరఫరా చేయరాదని అలా చేసిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటి కప్పుడు!! ఆన్ లైన్ ఓపిఎంఎస్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఓపిఎంఎస్ ట్యాబ్ లను సీజన్ ప్రారంభం ముందే చెక్ చేసుకొని ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్ యంత్రాలు,తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్, గన్ని సంచులు మొద్కలెన మోలిక వసతులు ఉండేలా చూడాలని అన్నారు.వేయింగ్ యంత్రాలను తేమ యంత్రాల పని తీరు చెక్ చేసి సర్టిఫై చేయాలని అన్నారు. త్రాగు నీరు, విద్యుత్ సరఫరా,లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరా ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకేటు పెట్టుకోవాలని అన్నారు. వడదెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టెంట్ల ను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా మేనేజర్ పౌరసరఫరాలు శ్రీకాంత్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

తంగళ్ళపల్లి ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మైనారిటీ గురుకుల విద్యాసంస్థలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మిక తనిఖీ చేశారు.పరీక్ష జరుగుతున్న సరళిని క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.ఎంత మంది హాజరు,గైర్హాజరు అయ్యారు అనే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు.ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రం లోపలికి అనుమతించవద్దని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# బీసీ కమిషన్ చైర్మన్ ను కలిసిన జగిత్యాల కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్ర బీసీ కమిషన్ బీసీ కమిషన్ చైర్మన్ జీ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్ జిల్లా పర్యటనకు రాగా, కలెక్టర్ సత్య ప్రసాద్ బుధవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషన్ చైర్మన్, సభ్యులు జగిత్యాల లో గురువారం పర్యటించనున్న నేపథ్యంలో వారు మెడికల్ కాలేజీ గెస్ట్ హౌస్ కు చేరుకోగా, కలెక్టర్ వారికి పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు.

# ప్రజలంతా సేంద్రియ ఆహారాన్ని అలవాటు చేసుకోవాలి

**అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



సేంద్రియ ఎరువులతో పండించిన పంటలు

ఆరోగ్యంతో పాటు పోషకాలను అందిస్తాయని కాంగ్రెస్ నాయకులు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు వారది కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. దేశ విదేశాల్లోని ప్రజలందరూ ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కోరుకుంటున్నారని చెప్పారు. సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన పలు పంటలను వినియోగించాలని సూచించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సైతం సేంద్రియ ఆహారానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ... సేంద్రియ ఆహారం పట్ల విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. సేంద్రీయ ఎరువులను పండించే రైతుల్లో విశ్వాసం నింపుతున్నారని తెలిపారు. ప్రజలందరూ సేంద్రియ ఆహారాన్ని అలవాటుగా చేసుకోవాలన్నారు. ముఖ్యంగా మిల్లెట్స్ చాలా క్రేజ్ ఉందని ఈ మిల్లెట్స్ ద్వారా చాలామందికి రోగ నిరోధక శక్తి పెంపొందించడమే కాకుండా ఆయుష్షును సైతం ప్రభావితం చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టాల్ నిర్వాహకుడు మధు, ప్రముఖ సామాజిక కార్యకర్త నాగి శేఖర్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీకగా అల్ఫోర్స్ ఇఫ్తార్ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

మొహమ్మద్ ప్రవక్త అల్లా బోధనలు చాలా మార్గదర్శకమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ మైదానంలో మతసామరస్యానికి ప్రతీకగా ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ దావత్ ఏ ఇఫ్తార్ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు.ముస్లింలు 30 రోజులు ఉపవాసాన్ని కఠినంగా పాటిస్తూ అల్లా బోధనలు స్మరించు కుంటూ ఉంటారన్నారు. ఈ బోధనల ద్వారా సమాజంలో అభివృద్ధితో పాటు శ్రేయస్సును పెంపొందించవచ్చని తెలిపారు. దేశంలోనే కాకుండా దేశ విదేశాల్లో సైతం ఈ సాంప్రదాయాన్ని కొనసాగించడం చాలా శుభ పరిణామం అని చెప్పారు. అల్లా బోధనలను విన్నవారికి, తెలిపే వారికి చాలా లాభాలు జరుగు తాయి అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు.నేడు అభివృద్ధి జరుగుతున్న తరుణంలో వారి బోధనలను వారి మార్గదర్శ కాలను తప్పకుండా పాటించి అభివృద్ధిని మరింత శరవేగంగా సాధించాలని ఆకాం క్షి ంచారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఈ సాంప్రదాయాన్ని విద్యాసంస్థల ఆరంభం నాటి నుండి చాలా గొప్పగా, ఆదర్శంగా పాటిస్తూ నేటికీ తరగని ఉత్సాహంతో ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నమని చెప్పారు.ఆ అల్లా ఆశీస్సులు పొందుతూ విద్యాసంస్థలు సైతం



విజయం పరంపరం కొనసాగించడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, నవాబు, ముక్తి అలీముద్దీన్, షోయబ్బల్లి, అబ్దుల్ జమీల్, ఉమర్ అలీ,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# తాడికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం

శంకరపట్నం, ప్రభాతవార్త:



తాడికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షులు కేతిరి మధుకర్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. సంఘం కార్యదర్శి పోలు వీరస్వామి సంఘం యొక్క లావాదేవీలు సంఘ సభ్యులకు చదివి వినిపించారు అనంతరం పిఏసిఎస్ చైర్మన్ కేతిరి మధుకర్ రెడ్డి మాట్లాడారు ఇప్పటివరకు సంఘం లాబాల భాటలో, అభివృద్ధి లో నడుస్తుందని, మును ముందు కూడా సంఘం అభివృద్ధి కొరకు అందరూ కృషి చేయాలని కోరారు. రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా ఈ సంవత్సరం ధాన్యం డబ్బులు వారి వారి ఖాతాల్లో వేయడం జరిగిందని తెలిపారు. సర్వసభ్య సమావేశం నిర్వహించినప్పుడు డైరెక్టర్ లు, రైతులు హాజరు కావాలని, వారి సలహాలు, సూచనలు కూడా సంఘానికి అవసరం ఉన్నదని తెలిపారు. ఎప్పుడు సమావేశం నిర్వహించిన అందరూ హాజరు కావాలని కోరారు. 2025 2026 ఖరీఫ్ సంవత్సరానికి సంఘం పరిధిలో ఉన్న గ్రామాల్లో రైతులకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామన్నారు. అసిస్టెంట్ రిజిస్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఇప్పటి వరకు తీసుకున్న అన్ని రకాల రుణాలను, కిస్తులను సకాలంలో చెల్లించి బ్యాంకుకు సహాయం చేయాలని కోరారు. సంఘం నుంచి వ్యవసాయ అప్పు తీసుకున్న తరువాత అప్పుదారు యాక్సిడెంట్ లో చనిపోతే వారి కుటుంబ సభ్యులకు సంఘం నుంచి రూ. లక్ష రూపాయల ఆర్థిక సహాయం ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్ కుమార్ సంఘం వైస్ చైర్మన్ నరహరి వెంకటరమణారెడ్డి, డైరెక్టర్లు పోలాడి సత్యనారాయణరావు శేషాచారి, ప్రవీణ్, సమ్మయ్య సంఘం కార్యదర్శి పోలు వీరస్వామి, అసిస్టెంట్ కార్యదర్శి కొరివి వేణుమాధవ్, క్లర్కు సతీష్ సిబ్బంది పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రిని కలిసిన వైస్ ఛాన్సలర్

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:



కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీకి హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కాలేజి, యూనివర్సిటీలో లా కాలేజి మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ అసెంబ్లిలో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్,వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా భవిష్యత్ లో కూడా యునివర్సిటీ అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసినట్లు వారు తెలిపారు...

# నిరుపేదలకు అండగా ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ యోజన

**రూ. 2 లక్షల నగదు అందజేత**

**వెల్ది యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ సుధాకర్**

మానకొండూర్ ప్రభాతవార్త :



ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం నిరుపేద కుటుం బాలకు అండగా నిలుస్తుం దని వెల్ది యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ బి సుధాకర్ అన్నారు. మండల పరిధిలోని వెల్ది గ్రామ యూని యన్ బ్యాంక్ లో రంగ పేట గ్రామానికి చెందిన నూనె సత్తమ్మ తమ బ్యాంకులో ఖాతాతో పాటు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం పై రూ.436 రూపాయలతో నమోదు చేసుకున్నారు. ఇటీవల సత్తెమ్మ అనారోగ్యానికి గురై మృతి చెందింది. మృతురాలి నామిని గా ఉన్న పద్మకు రూ. రెండు లక్షల రూపాయల నగదును అందజేసినట్లు తెలిపారు. బ్యాంకులోని ఖాతాదారులు ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ది యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ సాయి శివ, సిబ్బంది కృష్ణ కాంత్, గ్రామ మాజీ ఎంపీటీసీలు నూతి శ్రీనివాస్, కోల లక్ష్మీ వీరేశం, గ్రామస్తులు గంప చంద్రమోళి, మడ్డి చంద్రయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా..మై ఆటో ఈజ్ సేఫ్.. సురక్షిత ప్రయాణం

**- మెట్ పల్లి పట్టణంలో 346 ఆటోలకి క్యూ ఆర్ కోడ్ తో అనుసంధానం**

**- ప్రమాదాల నివారణలో ఆటో డ్రైవర్లు భాగస్వాములు కావాలి**

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

మెట్ పల్లి, ప్రభాతవార్త:



ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా..మై ఆటో ఈజ్ సేఫ్..సురక్షిత ప్రయాణం అనే వినూత్న కార్యక్రమంతో ప్రయాణికుల భద్రత కోసం వినూత్న కార్యక్రమ ప్రవేశ పెట్టడం జరిగిందని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ పేర్కొన్నారు. మహిళలు, వృద్ధులు, ప్రయాణికుల సురక్షిత ప్రయాణం, భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మై ఆటో ఈజ్ సేఫ్ అనే కార్యక్రమాన్ని మెట్ పల్లి పట్టణంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం ప్రారంభించి, పట్టణంలో 346 ఆటోలకు క్యూ ఆర్ కోడ్ తో అనుసంధానం చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..మహిళలు, వృద్ధులు, ప్రయాణికుల సురక్షిత, భద్రత కొరకు మై ఆటో సేఫ్ కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషకరంగా ఉందని అన్నారు. జగిత్యాల జిల్లాలో 4000 లకు పైగా ఆటోలు ఉన్నాయని, ఇప్పటి వరకు 2500 లకు పైగా ఆటోలకు క్యూ ఆర్ కోడ్ తో అనుసంధానం చేయడం జరిగిందన్నారు.రాబోవు రోజుల్లో మిగతా ఆటోలకు కూడా ఈ యొక్క స్టిక్కరింగ్ వేయడం జరుగుతుందని అన్నారు.ఈరోజు మెట్ పల్లి పట్టణంలో సుమారు 346 ఆటోలకు ముందు,వెనక, డ్రైవర్ సీట్ వెనకాల ప్రయాణికులకు కనిపించే విధంగా స్టిక్కరింగ్ చేయడం జరిగిందని, ప్రయాణికులు ఎవరైనా ఆటోలో ప్రయాణించే ముందు మొదటగా ఆ ఆటోకు స్టిక్కరింగ్ ఉందా అని గమనించాలని సూచించారు. ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు ఏదేనా సమస్య ఎదురైతే ఆటో డ్రైవర్ సీట్ వెనకాల గల క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసిన వెంటనే అట్టి ఆటో డ్రైవర్ కు సంబంధించిన పూర్తి సమాచారం మీ మొబైల్ నందు కనిపిస్తుందని,వాటితో పాటుగా ఎమర్జెన్సీ కాల్,ఎమర్జెన్సీ కంప్లైంట్ ఆప్షన్స్ రావడం జరుగుతుందన్నారు. ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్స్ట రూపంలో స్పందించినప్పుడు పోలీస్ వారు అ యొక్క సమాచారం ఆదారంగా వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవడం జరుగుతుందన్నారు. అలాగే జిల్లా లో రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేస్తుందన్నారు. ఇందులో భాగంగా సురక్షిత ప్రయాణం అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టి తరచూ ప్రమా దాలు సంభవించే ప్రాంతాలను సందర్శిస్తూ వాటి నివారణకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదల నివారణలో ఆటో డ్రైవర్లు



కూడా భాగస్వాములై ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చడానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి రాములు,ఆర్టీవో శ్రీనివాస్,మెటుపల్లి సీ.ఐ అనిల్ కుమార్,ఎస్.ఐ లు కిరణ్ కుమార్,రాజు,పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు,ఓనర్ లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల కై ఎల్లవేళలా కృషి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:
హుజురాబాద్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తామని హుజురాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాయిత రాములు, కామని రవీందర్ లు అన్నారు. బుధవారం హుజురాబాద్ లోని సాయి రూప గార్డెన్ లో ఏర్పాటు చేసిన హుజురాబాద్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు పొందామని, వాటిలో నిర్మాణం కూడా పూర్తి చేసామన్నారు. కాంగ్రెస్ నాయకుడు కావాలని కక్షపూరితంగా నివేషన స్థలాలపై కేసు వేశారని అన్నారు. నివేషన స్థలాల కోసం పలుమార్లు కాంగ్రెస్ ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నామని, చివరిగా ముఖ్యమంత్రిని కలిసి తమ ఆవేదన తెలియజేస్తామన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నివేషన స్థలాలపై ఉన్న సమస్యలను పరిష్కరించే వరకు పోరాడుతామని అన్నారు. నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ తో మరోమారు సంప్రదింపులు చేస్తామని, సానుకూలంగా స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటిని కళారవళి అసోషియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కోరం సుధాకర్ రెడ్డి, కేసిరెడ్డి



నరసింహా రెడ్డి, కిరణ్ కుమార్, మక్సుద్, భరణి కుమార్, పిల్లల సతీష్, వేల్పుల సునీల్, ముషకే శ్రీనివాస్, కేదాసి శ్రీధర్, కుమార్, పబ్బ తిరుపతి, మహేష్, సత్యరాజ్, పోతరాజు సంపత్, కుడికాల సాయి, కేశబోయిన స్వామి, సమ్మెట సతీష్, బొద్దు శ్రీనివాస్, అజీమ్, బాబు, రాజు, కళా రవళి అసోసియేషన్ నాయకులు విష్ణుదాస్ గోపాలరావు, వంగల హనుమంత్ గౌడ్, నాగార్జున డైరీ అధినేత పుల్లూరి ప్రభాకర్ రావు, కన్నన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## హుజురాబాద్ లో రెండు రోజుల జాతీయ సదస్సు

### డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా దేవి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:
హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 27, 28వ తేదీలలో రెండు రోజుల పాటు జాతీయ విద్యా సదస్సు నిర్వహిస్తున్నట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా దేవి తెలిపారు. ఈ సదస్సులో శాతవాహన యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ రవి కుమార్ జాస్తి, ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ కల్వకుంట రామకృష్ణ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, డాక్టర్ వాసిలి వసంత కుమార్, ఎన్ఐటి ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్ కోలా, అసోసియేట్ ప్రొఫెసర్ కొత్తిరెడ్డి మల్లారెడ్డిలు హాజరవుతారని ఆమె తెలిపారు. వికసిత్ భారత్ 2047 విద్యా విధానం భారతీయ జ్ఞాన పరంపర ఏకీకరణ పై ఆవిష్కరణలు ఉంటాయని ఆమె తెలిపారు.

## 15వ ఆర్థిక సంఘం నిధులకు అర్హత పొందినందున సిబ్బంది హర్షం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:
ఆస్తి పన్ను వసూలులో 100 శాతం వసూలు చేసిన హుజురాబాద్ మున్సిపాలిటీ 15వ ఆర్థిక సంఘం నిధులు పొందుటకు అర్హత సాధించిందని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ముందు సిబ్బందితో ప్లకార్డులు ధరించి హర్షం వ్యక్తం చేశారు. కాగా స్వచ్ఛ సర్వేక్షన్ - 2025 కార్యక్రమంలో భాగంగా ఇప్పల నర్సింగాపూర్ లోని కంపోస్టు యార్డును కంపోస్టు డెవలప్ మెంట్ అధికారి హేమలత బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడి, పొడి చెత్తలను వేరు చేయడం వలన కలిగే ప్రయోజనాలు గురించి, తడి చెత్త నుండి ఎరువుల తయారీ విధానం




గురించి ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ జి. సాంబరాజు, కార్యాలయ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు జె. శ్రీకాంత్, ఎండి. రషీద్, సానిటరీ ఇన్స్పెక్టర్ యం. కిషన్ రావు, వార్డు అధికారులు, సానిటరీ జవాన్లు, సిబ్బంది, మెప్మా, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి కమిటి అధ్యక్షుడిగా శ్రీనివాస్ ఎన్నిక

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



అంబేద్కర్ 134 వ జయంతి కమిటి అధ్యక్షులుగా హుజురాబాద్ కు చెందిన మారేపల్లి శ్రీనివాస్ బుధవారం ఎన్నికయ్యారు. హుజురాబాద్ పట్టణంలోని బిఎస్ఆర్ గార్డెన్ లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉద్యోగ సంఘాల, ప్రజాసంఘాల నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జయంతోత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు కాళీద్ హుస్సేన్, ఎన్నికల పరిశీలకులు ఆలేటి రవీందర్, రుద్రారపు రామచంద్రం, బొరగాల సారయ్య, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, నాయకులు సొల్లు బాబు, కొండ్ర నరేష్, కొలిపాక శంకర్, చందుపట్ల జనార్ధన్, వేల్పుల రత్నం, ఎర్ర రమేష్, తునికి సమ్మయ్య, తునికి వసంత్, ఎర్ర శ్రీధర్, రాజ్ కుమార్, ఉప్పు శ్రీనివాస్ పటేల్, సుమన్, పుష్పలత, సునీత, రాధ, రాజ్ కుమార్, ఎర్ర నాగరాజు, మొలుగు శ్రీనివాస్, సందెల వెంకన్న, మట్టెడ ప్రకాష్, మల్లయ్య, ప్రభాకర్, రామ్ రాజేశ్వర్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు.

## బాధిత కుటుంబానికి రూ. లక్ష ప్రమాద భీమా చెక్కు అందజేత

జమ్మికుంట రూరల్, ప్రభాతవార్త:
ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు జమ్మికుంట శాఖ యందు జరిగిన ఒక కార్యక్రమంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన గాయత్రి బ్యాంకు ఖాతాదారుడు ముడుతనపెల్లి రాజు మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులకు రూ. 1 లక్ష ప్రమాద భీమా చెక్కును పంపిణీ చేశారు. ముడుతనపెల్లి రాజు ఒక ప్రమాదంలో మృతి చెందగా మృతుడికి ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాదభీమా సౌకర్యం ద్వారా అతని తల్లి ముడుతనపెల్లి సుశీల కు రూ. 1 లక్ష చెక్కును జమ్మికుంట అగ్రికల్చర్ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం జమ్మికుంట బ్రాంచి మేనేజర్ ఒద్దుల మహేందర్, సీనియర్ ఆఫీసర్ పొల్లు ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ ఖాతాదారులకు కనీస డిపాజిట్ తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద, మధ్య తరగతి వినియోగదారులకు ప్రమాద భీమా కల్పిస్తూ వారికి అండగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. గాయత్రి బ్యాంకు వినియోగదారుల ఆర్థిక ప్రగతికి సహకారం అందిస్తుందని



అభినందించారు. 24 గంటలు ఏటీఎం లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తుందని అన్నారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ ఒద్దుల మహేందర్ మాట్లాడుతూ వినియోగదారులకు మైక్రో ఏటిఎం, ఏఈపిఎస్ సేవల ద్వారా వినియోగదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ 5,500 తో ఋణాలను అందిస్తున్నారని, అలాగే రైతులకు వ్యవసాయ రుణాలను కూడా అందిస్తున్నామని తెలియజేశారు. జమ్మికుంట పరిసర గ్రామాలలో 16 బ్యాంకింగ్ కరెస్పాండెంట్లను నియమించారని, తద్వారా పెన్షనర్లు, ఇతర ఖాతాదారులు ఇట్టి బ్యాంకింగ్ కరెస్పాండెంట్ల వద్ద బ్యాంకు లావాదేవీలను నిర్వహించుకోవచ్చని తెలియజేశారు. సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావలసిన ఫోటో, జిరాక్స్ ను బ్యాంకు యందే ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపారస్తులకు వ్యాపార వృద్ధికై ఋణాలను అందిస్తున్నామని, వినియోగదారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## బిఎస్పీ తనుగుల గ్రామ శాఖ అధ్యక్షునిగా దాసరపు మహేందర్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:
బహుజన సమాజ్ వాది పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు మంద సమ్మయ్య ఆధ్వర్యంలో జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామానికి చెందిన దాసారపు మహేందర్ ను జమ్మికుంట మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా నియమించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జోనల్ కో ఆర్డినేటర్ మారేపల్లి మొగిలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె ప్రశాంత్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఈదునూరి రమేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు పెరుక శ్రీనివాస్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మంతెన సంపత్, కార్యదర్శి రేణిగుంట్ల రంజిత్, కోశాధికారి రాచపల్లి రమేష్, సీనియర్ నాయకులు గిన్నారపు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ధర్మారం ప్రాథమికోన్నత పాఠశాలకు అడ్వాంట సీడ్ ఆర్గనైజర్ ఫర్నిచర్ వితరణ

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:
జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని ధర్మారం ప్రాథమికోన్నత పాఠశాలకు అడ్వాంట సీడ్ ఆర్గనైజర్ ఎల్లంకి తిరుపతి రావు ఆధ్వర్యంలో ఒక బీరువా, 5 కుర్చీలు, 2 టేబుళ్ళతో పాటు విద్యార్థులకు పెన్నులు, నోటు బుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతి మాట్లాడుతూ అడ్వాంట సీడ్ సంస్థ వారు రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అదే విధంగా సీడ్ కంపెనీ ఆర్గనైజర్ బొడిగె నాగరాజు మాట్లాడుతూ ధర్మారం గ్రామ రైతులు అడ్వాంట సీడ్ ద్వారా అధిక దిగుబడి పొంది ఎక్కువ లాభాలు పొందుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో టీపీఎం అంజి బాబు, సూపర్‌వైజర్ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ పోలు వెంకటేష్, మాజీ ప్రజా ప్రతినిధులు బొంగోని వీరన్న, మారపల్లి బిక్షపతి, సుధాకర్ రెడ్డి, చేనేత సంఘం చైర్మన్ పెండెం సర్వేశం, పాఠశాల విద్యా కమిటి మాజీ చైర్మన్ బుర్ర సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కన్న తల్లుల కడుపు కోతకు గురి కాకుండా కనుకరించి కట్టడి చేయండి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



మైనర్ పిల్లల తల్లిద oండ్రు లారా...! పెట్రోల్ బంక్ యజమానులారా...! పెట్రోల్ ను రిటైల్ గా అమ్ముతున్న చిరు వ్యాపారులారా...! చిన్న పిల్లలు బైక్ నడిపే విషయంలో ఆలోచించమని ప్రాధేయపడుతున్నామని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ తెలిపారు. చిన్న పిల్లలు బైక్, స్కూటి, ఇతర వాహనాలు నడిపే అర్హత లేనివారు పెట్రోలు గురించి మీ పెట్రోల్ బంక్ కు లేదా మీ కిరాణా షాపుల్లో పెట్రోలు అమ్మే షాపు వద్దకు వచ్చినట్లు అయితే దయచేసి పెట్రోలు ఇవ్వకండని, వారి వివరాలు తెలుసుకొని వారి ఇంటిలో పెద్దవారికి తెలియచేయండని కోరారు.

# వడదెబ్బ తగలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ**

**అధికారులతో అదనపు కలెక్టర్ రివ్యూ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



వడదెబ్బ తగలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని, ఈ దిశగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎండల తీవ్రత దృష్ట్యా చేసుకోవాల్సిన చర్యలు, సీజనల్ వ్యాధులు నియంత్రణ ప్రణాళికపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, రాష్ట్రంలోనే అత్యధికంగా ఉష్ణోగ్రతల నమోదు జిల్లాలలో పెద్దపల్లి మూడవ స్థానంలో ఉందని , ప్రజలు వడ గాల్పుల బారిన పడకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఎండ తీవ్రత వల్ల శరీరంలో నేటి శాతం తక్కువైతే ప్రజలకు వడ దెబ్బ తగిలే అవకాశం అధికంగా ఉంటుందని, మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా ఉండడం ఉత్తమమని అదనపు కలెక్టర్ తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పనుల పని వేళలు మార్చాలని అన్నారు. ఆశా కార్యకర్తల నుంచి జిల్లా అధికారుల వరకు ప్రతి ఒక్కరి వద్ద అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. జిల్లాలో జరిగే వివిధ పంట కొనుగోలు నేపథ్యంలో రైతులకు, హమాలీ కూలీలకు, అక్కడి సిబ్బందికి వడదెబ్బ తగలకుండా ఏర్పాట్లు ఉండాలని, అవసరమైన టెంట్, త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. నీటి పారుదల శాఖ, పంచాయతీ, వివిధ శాఖల కింద జరిగే పనులు దగ్గర కార్మికులకు వడదెబ్బ తగలకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని అన్నారు. జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో చల్లి వేంద్రం ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. వేసవి కాలంలో వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. వడ గాల్పుల వల్ల వచ్చే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వేసవి కాలంలో ప్రతి రోజు నీరు త్రాగడం, గొడుగు తీసుకుని బయటికి రావడం, వేడి గాల్పులు వచ్చే సమయంలో ఇంట్లో ఉండటం వంటి వివిధ అంశాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు అధికంగా ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో తీసుకోవాలని అదనపు సూచించారు. గతంలో అధికంగా ఫీవర్ కేసులు నమ్మోదైన ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. నీరు నిల్వ ఉండకుండా గుంతలు పూడ్చి వేత కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. దోమలు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని, ప్రతి ఇంటిలో పాత కూలర్లు టైర్ల లో నీటి నిల్వలను తీసి వేయాలని అన్నారు. గ్రామాలలో రెగ్యులర్ ఫాగ్గింగ్ నిర్వహించేలా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు అవసరం

**బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి**

**కందుల సంధ్యారాణి న్యాయవాదుల నిరసన దీక్షకు మద్ధతు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు అవసరం అని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. సీనియర్ లాయర్ ఇజ్రాయెల్‌ను హత్యను నిరసిస్తూ గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షను బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి బుధవారం సందర్శించి మద్ధతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాద్‌లో సీనియర్ లాయర్ ఇజ్రాయెల్‌ను హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిరచారు. ఇలాంటి ఘటనలతో న్యాయ వృత్తిలో ఉన్న వారికి భద్రతపై అనేక సందేహాలను కలిగిస్తాయన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని, న్యాయవాదుల సమాజానికి ప్రభుత్వం భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కోడూరి రమేష్, గుండబోయిన భూమయ్య, నాయకులు అందె రాజు కుమార్ చారి, మామిడి వీరేశం తదితరులు పాల్గొన్నారు.

---

# కార్మికులకు ఎన్నో ప్రయోజనాలను చేకూర్చిన బిఆర్ఎస్, టిబిజికెఎస్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి కార్మికులకు ఎన్నో ప్రయోజనాలను చేకూర్చిన ఘనత బిఆర్ఎస్, టిబిజికెఎస్‌లదని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, కేంద్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ బేతి చంద్రయ్య అన్నారు. అలాంటి బిఆర్ఎస్, టిబిజికెఎస్‌లను విమర్శించే అర్హత ఐఎన్‌టియుసి నాయకులకు లేదని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో టిబిజికెఎస్ సింగరేణి కార్మికుల అనేక సమస్యలను పరిష్కరించి, హక్కులను సాధించిందని అన్నారు. టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత అప్పటి సిఎం కెసిఆర్‌తో మాట్లాడి జాతీయ కార్మిక సంఘాల వల్ల పెండిరగ్‌లో ఉన్న 3400 మంది డిపెండెంట్‌లకు ఒకే దఫా ఉద్యోగాలు ఇప్పించారని, గత ప్రభుత్వాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలని కారుణ్య నియామకాల పేరుతో 14వేల మందికి డిపెండెంట్ ఉద్యోగాలు ఇప్పించడం, ఎక్స్‌టర్నల్ నోటిఫికేషన్ ద్వారా 4800 ఉద్యోగాలు ఇవ్వడం, ఏదైనా ప్రమాదవశాత్తు కార్మికుడు చనిపోతే 20 లక్షల రూపాయల మ్యాచింగ్ గ్రాంట్ ఇప్పించడం, ఆన్ డ్యూటీలో నాచురల్ డెత్ జరిగిన కార్మిక కుటుంబానికి 15 లక్షల రూపాయల మ్యాచింగ్ గ్రాంట్, లాభాల వాటాను 16 నుంచి 32 శాతం వరకు పెంచడం, విద్యుత్ ఛార్జీలను రద్దు చేయడమే కాకుండా, ఎసి కనెక్షన్, 10 లక్షలు వడ్డీ రుణం ఇలా ఎన్నో ప్రయోజనాలను చేకూర్చడం జరిగిందని అన్నారు. గత యూనియన్ల కంటే భిన్నంగా కార్మికులను సమ్మెకు పిలుపులు ఇవ్వకుండానే ఎన్నో ప్రయోజనాలు ఇచ్చిన చరిత్ర టిబిజికెఎస్‌దని, మరోసారి బిఆర్ఎస్, టిబిజికెఎస్‌ను విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

---

# అధికార పార్టీ కార్యాలయంగా రామగుండం కార్పొరేషన్

**25వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్**

**నగునూరి సుమలత రాజు**

గోదావరిఖని, ప్రభాతవార్త:



అధికార పార్టీ కార్యాలయంగా రామగుండం కార్పొరేషన్ ఆఫీస్ మారిందని, ఇక్కడి అధికారులు కార్యకర్తలుగా మారిన పరిస్థితి నెలకొందని 25వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్పొరేషన్‌లో కొందరు అధికారుల నిరక్ష్యంతో పరిపాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ప్రజా సమస్యలు చెప్పుకోవడానికి కార్యాలయానికి వస్తే అధికార పార్టీనా... ప్రతిపక్ష పార్టీనా... అని అధికారులు అడగడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. అధికార పార్టీ కార్యకర్త అయితేనే ఫలానా డివిజన్‌లోని ఎలాంటి సమస్యలైన పరిష్కారం చేస్తామని చెప్పడం మరీ దారుణంగా ఉందన్నారు. ప్రజలు తమ సమస్యలు అధికారులకు విన్నవించేందుకు కార్యాలయానికి వస్తే అధికార పార్టీకి చెందిన నాయకులు గంటల తరబడి కమిషనర్ ఛాంబర్, ఇతర అధికారుల ఛాంబర్‌లో సరదాగా ముచ్చట్లు చెబుతూ వ్యంగ్రస్త్రాల్యతో సామాన్య ప్రజలను మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తాజా మాజీ కార్పొరేటర్లు, ఇతర నాయకులు వచ్చిన సమయంలో కూడా కార్యాలయంలో ఉన్న అధికారులు కూడా ఇదే విధంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ రామగుండం కార్పొరేషన్ కార్యాలయం పరిపాలన వ్యవస్థపై ప్రత్యేక నిఘా పెట్టి, ఇక్కడున్న అధికారులను పూర్తి స్థాయిలో ప్రజలకు మేలు జరిగే విధంగా పని చేసేలా చూడాలని అన్నారు. అదేకాకుండా ఇక్కడ అధికార పార్టీ నాయకులకు అధికారులను డివి జన్లలో ఇష్టారాజ్యంగా మార్చు తూ వారికి నచ్చిన ఆఫీసర్‌ను ఒక విధంగా, నచ్చని ఆఫీసర్లను ఒక విధంగా బద్నాం చేయడం జరుగుతుందని, దీనిపై కలెక్టర్ చర్య తీసుకుని రామగుండం కార్పొరేషన్‌ను గాడిలో పెట్టాలని కోరారు. లేదంటే ప్రజా క్షేత్రంలో తిరుగుబాటు కాక తప్పదని హెచ్చరించారు.

---




# పదోన్నతులు ఇప్పించేందుకు కృషి చేయాలని వినతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్‌మెంట్‌లలో గత ఐదు సంవత్సరాలుగా యాక్టింగ్ క్లర్క్‌లుగా విధులు నిర్వహిస్తున్న జనరల్ మజ్దూర్‌లను జూనియర్ అసిస్టెంట్ (క్లర్క్)లగా పదోన్నతులు ఇప్పించేందుకు కృషి చేయాలని గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆర్జీ 2 బ్రాంచ్ నాయకులకు ఉద్యోగులు బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమస్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రమోషన్స్ ఇప్పించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎల్.ప్రకాష్, బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, వైస్ ప్రెసిడెంట్ అన్నారావు, అసిస్టెంట్ సెక్రెటరీ సాంబ శివరావు, డిపార్ట్‌మెంట్ సెక్రెటరీ మహేందర్, అసిస్టెంట్ సెక్రెటరీ లోకేష్ విక్రమ్, లేడీస్ సెక్రటరీ సమత, కావ్య, జయ, దేవేందర్, రాంసాగర్, కె.తిరుపతి, ఇ.తిరుపతి, సంతోష్, సిరాజ్ తదితరులున్నారు.

# రికార్డ్ బ్రేక్ చేసిన జిడికె 11వ గని

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గని రికార్డ్ బ్రేక్ చేసింది. 11వ గనిలో 65,100 టన్నుల బొగ్గు డిస్పాచ్ లక్ష్యాన్ని నిర్దేశించగా, 6 రోజుల ముందుగానే 66,901.82 టన్నులతో 103శాతం బొగ్గును డిస్పాచ్ చేసింది. ఈ సందర్భంగా గని అధికారులను, ఉద్యోగులను ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# పూసాల లో భూలక్ష్మి మహాలక్ష్మి, పోచమ్మ తల్లి బోనాలు

**తల్లికి ఒడి బియ్యం, బోనాలు సమర్పించిన మహిళలు**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి పూసాలలోని బొడ్రాయి ,మహాలక్ష్మి మ్మ, భూలక్ష్మి మ్మ, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం గత సంవత్సరం నిర్వహించగా, అందులో భాగంగానే బుధవారం పోచమ్మ తల్లికి తిరుగు బోనాల తో ప్రతి ఇంటి ఇంటికి బోనం చేసి శివసత్తుల పూనకాలతో డప్పు చప్పుల్లతో పురవీధులు తిరుగుతూ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యం, ఒడి బియ్యం, సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో బైండ్ల పూజారులచే బొడ్రాయి విగ్రహాలకు అలంకరణ చేసి పట్నం వేసి గావు పట్టి బలి కార్యక్రమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో, ఊరిలోకి ఎటువంటి దుష్టశక్తులు, క్షుద్ర శక్తులు, అకాల మరణాలు, సంభవించకుండా ఉండాలని ఆకాంక్షి ంచారు. కులమతాలకు అతీతంగా గ్రామ ప్రజలు వందలాది మంది ప్రజలు కులహాల మధ్య బొడ్రాయి పోచమ్మ తల్లి బోనాలలో పండుగ వాతావరణం నెలకొందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి కమిటీ సభ్యులు, అన్ని కుల సంఘాలు, ప్రజాప్రతినిధులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## గుండెపోటుతోప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయురాలు ఆకస్మిక మృతి

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలోని ఓ ప్రైవేటుపాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న భోగ అనురాధ ( 42) బుధవారం ఆకస్మికంగా మృతి చెందిన సంఘటన తో మల్యాల లో విషాదం నెలకొంది , స్థానిక వాగ్దేవి పాఠశాలలో గత 8సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఉమామహేశ్వరి బుధవారం ఒంటి పూట బడిలో బ్రేక్ సమయంలో అకస్మాత్తుగా ఛాతిలో నొప్పి వస్తుందని, కుప్పకూలి పోయింది, విషయం తెలుసుకున్న పాఠశాల యాజమాన్యంఆమెను స్థానికంగా ఆసుపత్రిలో తరలించగా వైద్యులు పరిస్థితి విషమించిందని తెలుపడంతో వెంటనే జగిత్యాల ఆసుపత్రికి పంపించగా, ఆమెకు పలుమార్లు సిపిఆర్ చేసినా ఫలితం లేకపోవడం తో అప్పటికే మార్గమధ్యలోనే గుండెపోటు వల్లనే మృతి చెందినట్లు తెలిసింది, మృతురాలు అనురాధకు భర్త గణేష్ తో పాటు 13 ఏళ్ల బాబు ఉన్నాడు,

## ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు ఎన్నో లాభాలు

మల్యాల, ప్రభాతవార్త



ఆయిల్ ఫామ్ సాగు వల్ల రైతులకు ఎన్నో విధాల లాభసాటిగా ఉంటుందని మల్యాల మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ అన్నారు, బుధవారం మల్యాల మండలం మానాల లో రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కల్పించారు, నాటిన నాలుగో సంవత్సరం నుండి 30 ఏళ్ల వరకు పంట చేతికి రావడం జరుగుతుందని పంట దిగుబడి సరాసరి 10 నుండి 12 టన్నుల దిగుబడి ఉంటుందని దీనికి ఎకరానికి సరాసరి లక్ష వరకు నికర ఆదాయం వస్తుందని తెలిపారు, అంతేకాకుండా ఎటువంటి కోతుల బెడద, వడగల వాన తో సంబంధం లేకుండా ఆయిల్ ఫామ్ సాగు సవ్యంగా చేసుకోవచ్చని, ఎకరానికి 57 మొక్కలు 90!! రాయితీతో అందజేయడం జరుగుతుందని అవకాశం ఆసక్తి గల రైతులు వెంటనే వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు

## వివేకానంద యూత్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని వివేకానంద నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఈ మేరకు వివేకానంద యూత్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఒ డ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించారు అధ్యక్షులుగా కస్తూరి వెంకటేశం ప్రధాన కార్యదర్శిగా ఐల్ల మల్లేశం కోశాధికారిగా సిరిపురం తిరుపతి ఎన్నిక అయ్యారు స్టీరింగ్ కమిటీ సభ్యులుగా ఓ డ్నాల తిరుపతి తాటిపల్లి అంజయ్య తెలుకుంట సత్యనారాయణ గోవుల కొండ ఆంజనేయులు దూస రాము గోవులకొండ ప్రదీప్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకానంద యూత్ క్లబ్ సంఘం నియమ నిబంధనలకు లోబడి విధులను నిర్వర్తిస్తామని సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు

## కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షలు

చిట్యాల, మార్చి 26, ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షలు మండల కేంద్రంలో ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. బుధవారం గణిత పరీక్ష నిర్వహించారు. చిట్యాల లోని మూడు సెంటర్లలో 433 మంది విద్యార్థులకు గాను 433 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ నరసింహా తెలిపారు.

## కొండగట్టు అంజన్న ఉండే ఆదాయం రూ, కోటి 9 లక్షలు

మల్యాల, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం హుండీ ఆదాయాన్ని బుధవారం ఈవో శ్రీ కాంతారావు ఆధ్వర్యంలో లెక్కించారు, ఆలయంలోని పన్నెండు హుండీలను తెరిచి ఆదాయాన్ని లెక్కించగా 55 రోజులకు గాను నగదు రూ, ఒక కోటి 9, లక్షల13, వేల 339 ఆదాయం సమకూరునట్లు అధికారులు తెలిపారు, కాగా భక్తులు 109 విదేశీ కరెన్సీలు స్వామివారికి కానుక సమర్పించుకోగా, మిశ్రమ వెండి, బంగారం ను మాత్రం బ్యాగ్ లో సీల్ వేసి తిరిగి హుండీలోనే భద్రపరచినట్లు పేర్కొన్నారు, లెక్కింపు కార్యక్రమంలో కరీంనగర్ ఎండోమెంట్ ఏసి సుప్రియ స్థానిక ఆలయ సుబండెంట్లు సునీల్,చంద్రశేఖర్, హరిహరనాథ్, ఆలయ అర్చకులు పాల్గొన గా, ఏఎస్ఐ ఆధ్వర్యంలో గట్టి భద్రత చేపట్టారు

## కోలాట మహోత్సవంలో సాయి మహిళా సేవా సమితి సభ్యుల కోలాటం

చొప్పదండి ప్రభాతవార్త,



అన్నమాచార్య వర్ధంతి సందర్భంగా అలిపిరి మెట్లవద్ద కోలాట మహోత్సవం లోతిరుమల తిరుపతి దేవస్థానం ఆహ్వానమేరకు శ్రీ వేంకట అన్నమాచార్య సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కోలాటమహోత్సవంలో సాయి మహిళా సేవా సమితి చొప్పదండి బృందం పాల్గొన్నారు. అనంతరం తిరుమలలో జపాల ఆం జనేయస్వామి దేవాలయంలో సాయి సేవా సమితి బృందం హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. శ్రీవారి దర్శనం భాగ్యం కల్పించారని బృందం తెలిపారు.ఈ కార్యక్రమంలో దండె లావణ్య, జమున, దూస లావణ్య, కొక్కుల వాణి, స్వతంత్రభారతి, ఇనుకొండ లత, మంద విజయ, గుర్రం విజయలక్ష్మి, పద్మ, పెంచికల రమాదేవి, నందికొండ అరుణ, కరుక వాణి, గుర్రం కవిత,ఉప్పు వాజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చర్మవ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

చొప్పదండి ప్రభాతవార్త,



చర్మవ్యాధుల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని జిల్లా అదనపు లెప్రసీ వైద్యాధికారి డాక్టర్ సుధ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ఆసుపత్రిలో ఆయన ఆకస్మిక సందర్శన చేసి రికార్డులను తనిఖీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మెరుగైన సేవలు అందిస్తున్నందుకు వైద్య సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీ కీర్తన సిహెచ్ఓ వెంకటస్వామి సూపర్వైజర్ జి శ్రీదేవి సూపర్వైజర్ జాకీర్ హుస్సేన్ డిపిఎంలో ప్రకాష్ పలువురు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా బొమ్మగాని ధర్మ బిక్షం 14వ వర్ధంతి

చిట్యాల, మార్చి 26, ప్రభాతవార్త

దున్నేవాడికే భూమి తోపాటు, గీసే వానికే చెట్టు నినాదమిచ్చి గీత కార్మికుల సంక్షేమానికి కృషిచేసిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మ బిక్షం వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఐ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ధర్మ బిక్షం చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, గీత పనివార్ల సంఘం సీనియర్ నాయకులు దేశగాని బాలరాజు, పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్కే షరీఫ్, గుండా సత్తయ్య, కునూరు పాపయ్య, కునూరు శంకర్, కునూరు యాదయ్య, మునుకుంట్ల శ్రీను, నామనంది అంజయ్య, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## టియుడబ్ల్యూజె(ఐజెయు) అధ్యక్షుడిగా రాపోలు ప్రభాకర్

**చండూరు,26మార్చి,ప్రభాతవార్త:** మునుగోడు నియోజకవర్గ తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూజె)నూతన అధ్యక్ష కార్యదర్శులుగా రాపోలు ప్రభాకర్,ముడుపు శ్యామ్‌రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం చండూరులోని రాజశ్రీ బ్యాంకట్ హాల్లో అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీని సంఘం అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి,ఉపాధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న సమక్షంలో ఎన్నిక చేశారు నూతన కమిటి గౌరవాధ్యక్షుడిగా మహేశ్వరం సతీష్, అధ్యక్షుడిగా చండూరు పట్టణానికి చెందిన రాపోలు ప్రభాకర్,ఉపాధ్యక్షులుగా సంగెపు మల్లేష్(చండూరు), ముద్దం శ్రీనివాస్(మర్రిగూడెం),జాజుల స్వామి(మునుగోడు), నక్క శ్రీనివాస్(నాంపల్లి) ప్రధాన కార్యదర్శిగా ముడుపు శ్యామ్‌రెడ్డి,సహాయ కార్యదర్శులుగా కర్నాటి వెంకటేశం, దొమ్మటి కృష్ణ,పల్లె యాదయ్య, ఈడెం గణేష్,కోశాధికారిగా సంగెపు మల్లిఖార్జున్, తదితరులను ఎంపిక చేశారు.ఈ సమావేశంలో ఆకుల రఘుమయ్య,ఎరుకల వంశీకృష్ణ, ముత్యాలు, వెంకన్న, ప్రభాకర్, మహేష్, నల్ల స్వామి, గంట శ్రీనివాసులు,మాదగోని ఆంజనేయులు, ఇంద్రసేనారెడ్డి, గాలెంక వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే జెండా ఎజెండా

....టియుడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలి

**చండూరు,26మార్చి,ప్రభాతవార్త:** జర్నలిస్టుల సంక్షేమమే జెండా ఎజెండా అని టియుడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర అధ్యక్షులు కె.విరహత్ అలీ అన్నారు.బుధవారం స్థానిక రాజశ్రీ బ్యాంకట్ హాల్లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రజలకు మధ్య వారధిలా పని చేసే జర్నలిస్టులు నిత్యం ఒత్తిడిని సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. వారికి ఆరోగ్య రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. విలేకరుల ఇండ్లస్థలాల విషయమై నివేదిక అందించినట్లు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం 70 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏకైక సంఘం .టియుడబ్ల్యూ(ఐజెయు) అని,నాటినుండి నేటివరకు వారికి ఎన్నో సంక్షేమ ఫలాలను అందించేందుకు రాజీలేని పోరాటాలు చేసిన సంఘంగా నేడు ఉందన్నారు.నేడు జర్నలిస్టులకు ,వారి కుటుంబాలకు యాజ మాన్యాల నుండి రక్షణ లేకున్నా తమ సంఘం పోరాటాలద్వారా వారిని అన్నివిధాల ఆదుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా కార్యాచరణ రూపొందిస్తుందని తెలిపారు. సంఘం ఇచ్చే పిలుపులో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని,అన్నిరకాల కమిటీలు బాధ్యతాయుతంగా పని చేయాలని, అందుకు రాష్ట్ర సంఘం నుండి అన్నివేళలా అండదండలు ఉంటా యన్నారు. జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ్‌నారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమల నాగయ్య,జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, దోటి శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి కేసాని శ్రీధర్‌రెడ్డి,జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎం.యాదగిరి,ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాస్‌రెడ్డి, నల్లగొండ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, వి.చంద్రశేఖర్‌రెడ్డి, వి.వెంకట్‌రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు ఎరుకల వంశీ, రాపోలు ప్రభాకర్, సంగెపు మల్లిఖార్జున్,నల్ల స్వామి,ఆడెపు శంకర్,సంగెపు మల్లేష్, రవీంద్రచారి, ఆకుల రఘుమయ్య,ముత్యాలు,ముడుపు శ్యామ్‌రెడ్డి, మహేశ్వరం సతీష్, వెంకన్న,నక్క శ్రీనివాస్,ఇడం గణేష్,జక్కుల నాగరాజు, దోటి లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

చిట్యాల రూరల్, మార్చి 26, ప్రభాతవార్త :

చిట్యాల మండలంలోని ఎలికట్టె, గుమ్మళ్ళబావి, వనిపాకల గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 20 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు నిర్మాణ పనులకు చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీ రోడ్లు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టి వేగవంతంగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్సీ జయలక్ష్మి, పంచాయతీరాజ్ ఏఈ సందీప్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ, నాయకులు జడల చిన్నమల్లయ్య, మైహిపాల్ రెడ్డి, కొండకింది వెంకటరెడ్డి, ఏర్పుల పరమేష్, గుత్త యాదిరెడ్డి, రాసమల్ల జానయ్య, జాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే శారీరక, మానసిక ఉల్లాసం

**విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే పోలీసులు క్రీడలపై దృష్టి సారించాలి**
**పోలీస్ అధికారులకు, సిబ్బందికి వేములవాడ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి సూచన**

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



విధి నిర్వహణలో భాగంగా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండే పోలీసులపై తీవ్ర ఒత్తిడి ఉంటుందని, ఈ ఒత్తిడిని జయించేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని వేములవాడ సబ్ డివిజన్ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బందిలో ఒత్తిడిని తగ్గించి వారు శారీరక, మానసిక దృఢత్వం పెంపొందించాలనే లక్ష్యంతో వేములవాడ పట్టణంలోని సబ్ డివిజన్ కార్యాలయంలో ఏ.ఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక షటిల్ కోర్టు ఏర్పాటు చేశారు. ఈ కోర్టును బుధవారం రాత్రి సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్స్టేషన్ల సీఐలు, ఎస్సైల తో కలిసి ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు కాసేపు షటిల్ ఆడుతూ అధికారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఏ.ఎస్పీ మాట్లాడుతూ 24/7 విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారులకు కాస్త ఉపశమనం కలిగించడంతో పాటు అధికారుల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పాలనే ప్రధాన ఉద్దేశంతో ఈ కోర్టును ఏర్పాటు చేయడం జరిగిందని, సబ్ డివిజన్ పరిధిలోని అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మానసిక ప్రశాంతతను పొందాలని సూచించారు. అనంతరం పలువురు పోలీస్ అధికారులు మాట్లాడుతూ తమ ఆరోగ్య పరిస్థితులు, శారీరక, మానసిక దృక్పథాన్ని దృష్టిలో ఉంచుకొని షటిల్ కోర్టు ఏర్పాటుకు కృషిచేసిన ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని సీ.ఐలు వీర ప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఎస్సైలు మారుతి, రమేష్, అంజయ్య, అశోక్, పృథ్వీధర్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ వార్త

## నవోదయకు హనుమాజీపేటకు చెందిన నగరం గాయత్రి ఎంపిక

వేములవాడ రూరల్, ప్రభాతవార్త:



నవోదయ ఫలితాల్లో వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన నగరం గాయత్రి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు తిరుమల జగన్నాథ చార్యులు తెలిపారు గాయత్రి తండ్రి ఎల్ఐసి ఏజెంట్ గా పని చేస్తున్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల పర్యవేక్షణలో సన్నద్ధమై జవహర్ నవోదయలో సీటు సంపాదించడం పట్ల రూరల్ మండల విద్యాధికారి లోకిని కిషన్ పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి, సతీష్, కిరణ్ ,సరోజ, అరుణ, భవిత, విద్యార్థిని అభినందించారు. గాయత్రి చదువులో మరింతగా రాణించి లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలని వారు ఆకాంక్షించారు.

## విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరాలి

కొనరావుపేట, ప్రభాతవార్త.



విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరాలని పలువురు వక్తలు అన్నారు. కొనరావుపేట మండలంలోని మోడల్ స్కూల్లో మహిళా శిశు, సంక్షేమ శాఖ, మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, 100, 1098, 1930 హెల్ప్ లైన్ నెంబర్లను, ఫోక్సో చట్టం గురించి, స్వీయ రక్షణ గురించి, మహిళా సాధికారత కో ఆర్డినేటర్ రోజా విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువత మొబైల్స్ ఎక్కువ కావడం వల్ల వివిధ రకాలైన సైబర్ వలలో పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మొబైల్స్ కు దూరంగా ఉండాలని సూచించారు. వివిధ రకాల వ్యసనాలకు గురికావడం వలన మానసిక ఒత్తిడిలను ఎదుర్కొంటున్నారని, అలా కాకుండా విద్యార్థులు స్వీయ క్రమశిక్షణ, వ్యక్తిగత పరిశుభ్రతతో మెలగాలని, విద్యార్థినీ, విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎ.శివకుమార్ రెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, జనరల్ స్పెషలిస్ట్ దేవిక, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణిత పరీక్షకు 99.89శాతం మంది విద్యార్థులు హాజరు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో బుధవారం జరిగిన గణిత పరీక్షకు 99.89శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. గణిత పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 16 సెంటర్లను, జిల్లా లెవెల్ అబ్జర్వర్ 7 పరీక్ష కేంద్రాలు, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 2 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 4 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. ఆంగ్ల పరీక్షకు 7,393 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 7,385 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.98శాతం హాజరు శాతం ఉందని, పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మైనార్టీ సమాధుల స్థలంపై స్పందించడం హర్షణీయం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో మైనార్టీ సమాధుల స్థలాల కేటాయింపుపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గళం విప్పడం హర్షించదగినయమని జగిత్యాల నియోజక వర్గం పాస్టర్స్ ఐవంజలిస్టుల బాధ్యులు పేర్కొన్నారు.బుధవారం ప్రెస్ నోట్ విడుదల చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో క్రైస్తవుల కోసం సమాధుల స్థలాలు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా జగిత్యాల నియోజక వర్గంలో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమాధుల స్థలంపై కూడా ఎమ్మెల్యే దృష్టి సారించి,సమాధుల స్థలం ఇప్పించాలని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు...

## నవోదయలో సీటు సాధించిన విద్యార్థికి అభినందనలు

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలోని మార్గదర్శి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియంలో విద్యనభ్యసిస్తూ నవోదయ సీటు సాధించిన రోహిత్‌ను పాఠశాల కరస్పాండెంట్ మండల చిరంజీవి అభినందించారు. బుధవారం పాఠశాల ఆవరణలో విద్యార్థి రోహిత్‌కు పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించి, అభినందనలు తెలిపారు. వేల మందితో పోటీ పడి పరీక్షల్లో తమ విద్యార్థి విజయం సాధించడం ఆనందంగా ఉందని, పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ప్రతి విద్యార్థి కష్ట పడి చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఉన్నారు.

## రాజన్న 20 రోజుల హుండీ ఆదాయం రూ.1.95కోట్లు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ 20 రోజుల హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. కాగా 1కోటి 95లక్షల 75వేల 168 రూపాయలు నగదు రూపంలో రాగా, 287 గ్రాముల బంగారం, 18 కిలోల 500 గ్రాముల వెండి సమకూరినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా నాంపల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి హుండీ సుమారుగా 6 నెలల ఆదాయం 11లక్షల 47వేల 510 రూపాయలు వచ్చిందని తెలిపారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో జరుగుచున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చ్ 2025 లో నాల్గవ రోజు బుధవారం నాడు గణితం పేపర్ 67 రెగ్యులర్ పరీక్ష కేంద్రాలలో మొత్తం 11855 విద్యార్థులకు గాను 11850 విద్యార్థులు హాజరయ్యారు 05 మంది విద్యార్థులు గైహాజరయ్యారు రెగ్యులర్ విద్యార్థుల హాజరు శాతం 99.96 శాతం కాగా సప్లమెంటరీ విద్యార్థులకు సంబంధించిన 02 పరీక్ష కేంద్రాలలో 133 విద్యార్థులకు గాను 119 మంది విద్యార్థులు హాజరయ్యారు హాజరు శాతము 89.47 శాతం గా నమోదయింది జిల్లా ఇందులో భాగంగా విద్యాధికారి జగిత్యాల ఏడు పరీక్షా కేంద్రాలను ప్రభుత్వ పరీక్షల జిల్లా సహాయ పరిశీలనాధికారి నాలుగు పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ ఇరవైఒక్క పరీక్షా కేంద్రాలను సందర్శించారు పరీక్ష ఇలాంటి ఆటంకం లేకుండా ప్రశాంతంగా నిర్వహించబడ్డాయి

## ముంపు గ్రామాల నిర్వాసితులకు ఐదు లక్షల నాలుగు వేలు ఇవ్వాలి

**- వేములవాడ తాసిల్దార్‌కు వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మిడ్ మానేరు ముంపు గ్రామ నిర్వాసితులకు ప్రభుత్వం ఇస్తానన్న 5,04,000 రూపాయలు వెంటనే ఇవ్వాలని వేములవాడ తాసిల్దార్ కు వినతి పత్రం అందించారు. మిడ్ మనేరు ముంపు గ్రామాలలో పెండింగ్ లో ఉన్న ఇండ్ల నష్టపరిహారం, పట్టాలు, ప్యాకేజీ ఇచ్చి ముంపు గ్రామ నిర్వాసితులకు ఉపాధి చూపించాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, సీనియర్ నాయకులు లింగపల్లి శంకర్, ఏరెడ్డి రాజిరెడ్డి,ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి ప్రశాంత్,నర్సింగోజు శంకర్, ఉపాధ్యక్షులు బొరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎరుగోక్కుల రమేష్,తిప్పారవేని రాజు, జింక శ్రీనివాస్, కార్యదర్శి కొలనురి సంజీవ్ రెడ్డి,కోశాధికారి సోలంకి అరవింద్, అధికార ప్రతినిదులు కర్రె పవన్, విశ్వనాథం శ్రీధర్ ,దళిత మోర్చా అధ్యక్షుడు గంట మహేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కొమ్మనబోయిన సంతోష్ యాదవ్, కార్యవర్గ సభ్యులు బొల్లు తిరుపతి, తునికి అజయ్,భూత్ అధ్యక్షులు నాగుల సురేష్ గౌడ్, రెడ్డవెని రాజు, బాలక్రిష్ణ,ఎర్రం లక్ష్మీ నర్సు,నాయకులు గుండెకర్ల లక్ష్మణ్, పోచంపల్లి భాను, చల్లా నర్సయ్య,జ్వాల లక్ష్మారెడ్డి,దామోదర రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, ముడికే రాములు, నాంపల్లి తిరుపతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

చందుర్తి మార్చి 26 ప్రభాతవార్త:

చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని ఎంపీ నిధులతో సీసీ రోడ్డు పనులు స్థానిక గ్రామ బిజెపి నాయకులు బుధవారం పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొట్టమొదటిసారి గ్రామంలో ఎంపీ నిధుల సహకారంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్ సుధాకర్ శ్రీనివాస్ దివ్య సాగర్ శంకరి ముఖేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్‌లతో ఆర్థికంగా నష్టపోయి యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

## రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్

గోదావరిఖని, ప్రభాతవార్త:



బెట్టింగ్ యాప్‌లకు ఆకర్షితులై ఆర్థికంగా నష్టపోయి యువత వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అన్నారు. బుధవారం డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న ఈ ప్రస్తుత పరిస్థితులలో వాటిని ఆసరాగా చేసుకొని కొంతమంది అడ్డదారులలో అక్రమ సంపాదనే లక్ష ్యంగా బెట్టింగ్ యాప్‌లను విచ్చలవిడిగా యువత ఆకర్షించే విధంగా సెలబ్రిటీల చేత వారి యొక్క వ్యాపారాన్ని ప్రకటనలు ఇస్తూ యువతను అప్పుల ఊబిళ్ళల్లో నెట్టవేస్తూ వారి ప్రాణాలు పోవటానికి కారణమవుతున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ నియంత్రణ ఆన్‌లైన్ యాప్‌ల మీద లేకపోవడం వల్లనే విచ్చలవిడిగా బెట్టింగ్ యాప్‌లు పుట్టుకొస్తున్నాయని, దీని మీద కేంద్ర ప్రభుత్వం వెంటనే నియంత్రణ చర్యలు తీసుకోవాలని, గతంలో ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు పబ్లిక్ గాబ్లింగ్ యాక్ట్ క్రింద కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈరోజు తెలుగు రాష్ట్రాల్లో ఎంతో భవిష్యత్ ఉన్న నిరుద్యోగులు ఈ యాప్‌ల ద్వారా ఆర్థిక ఇబ్బందుల ఊబిలో చిక్కుకొని ప్రాణాలు తీసుకున్న సంఘటనలు జరుగుతున్నాయనని వారు గుర్తు చేశారు. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ద్వారా సుమారు 7వేల కోట్ల బిజినెస్ జరగడం, తద్వారా కేంద్ర ప్రభుత్వానికి జిఎస్‌టిల ద్వారా పన్నుల రూపంగా ఆదాయం వెళ్తుంది కాబట్టి కేంద్ర ప్రభుత్వం వీటి మీద చర్యలు తీసుకోవటం లేదని అన్నారు. ఇప్పటికైనా వెంటనే కేంద్రం ప్రభుత్వం స్పందించి ఇటువంటి ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్లను వెంటనే నిషేధించాలని, అదేవిధంగా భవిష్యత్తులో ఇటువంటి పునరావృతం కాకుండా సాంకేతిక పరంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని, తెలుగు రాష్ట్రాల్లో సెలబ్రిటీలు ప్రమోట్ చేసిన ఈ యాప్ ద్వారా ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలు చేసుకున్న వారిని ఆదుకోవాలని, అదేవిధంగా చట్ట వ్యతిరేక చర్యల ద్వారా తెలుగు రాష్ట్రాల్లో ఇద్దరి ఆత్మహత్యలకు కారణమైన వారిని విచారణ పేరుతో సమయం వృథా చేస్తే దీనికి బాధ్యులైన వారు తప్పించుకునే ప్రయత్నాలు చేస్తారని, కాబట్టి వెంటనే సంబంధిత అధికారులు సెలబ్రిటీలపైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం పెద్దపల్లి జిల్లా డివైఎఫ్ఐ నూతన అధ్యక్షులుగా గొర్రెంకల సురేష్‌ను జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కొంటు సాగర్, జిల్లా సహాయ కార్యదర్శి అట్ల శివకుమార్, నాయకులు సూర్య తదితరులు పాల్గొన్నారు.

# 28న ఆర్మీ అభ్యర్థులకు ఉచిత శిక్షణకై ఎంపిక

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఈ నెల 28న ఆర్మీ రిక్రూట్మెంట్ లో రాత పరీక్షకు మరియు ఫిజికల్ టెస్టుకు ఉచిత శిక్షణ అందించేందుకు అర్హత కలిగిన అభ్యర్థులకు ఫిజికల్,!! మెడికల్ టెస్ట్ నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత వరకు ఉద్దేశంలో పెట్టుకొని ఉద్యో గులుగా తీర్చిదిద్దాలని సంకల్పంతో సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియంలో ఆర్మీ అభ్యర్థులకు ఉచిత దేహదారుఢ్య, మెడికల్, వ్రాత పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఉచిత రాత పరీక్షకు సంబంధించిన మరియు!! శరీర దారుఢ్యము కి సంబంధించిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 28న అర్హత కలిగిన అభ్యర్థులకు ఉచితంగా ఫిజికల్ టెస్ట్, మెడికల్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగం సాధించాలని, దీనికి 17 1/2 నుంచి 21 సంవత్సరాల మధ్య వయసు ఉన్న అభ్యర్థులు అర్హులని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు నేరుగా స్టేడియంకి వచ్చి పరీక్షలో పాల్గొనవచ్చును కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకంకు దరఖాస్తులు చేసుకోవాలి

## జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జే.రంగారెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద మైనారిటీ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జే.రంగారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీస్ (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ, జైన్, పార్శి) చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష ్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం ఫోటో ,స్టడీ సర్టిఫికెట్, మొబైల్ నెంబర్, రవాణా రంగ పథకాల కోసం శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాల కోసం పట్టాదార్ పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, హనీ కలిగించే సమూహ ధృవీకరణ పత్రాలతో ఆన్‌లైన్ నందు దరఖాస్తుల సమర్పించాలని అన్నారు. వ్యవసాయేతర పథకాలకు 21 నుంచి 55 సంవత్సరాల వయసు గల వారు, వ్యవసాయ అనుబంధ పథకాలకు 21 నుంచి 60 సంవత్సరాల వయసు గల వారు అర్హులని, మీరు ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50 వేల రూపాయల, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని అన్నారు. గత 5 సంవత్సరాలుగా మైనారిటీ కార్పొరేషన్ /ప్రభుత్వం నుంచి సబ్సిడీ పొందిన వ్యక్తులు, కుటుంబ సభ్యులు ఈ పథకానికి అనర్హులని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద మైనారిటీ నిరుద్యోగులను స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ మైనారిటీ యువత ఆన్‌లైన్ పోర్టల్ వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని , మరిన్ని వివరాలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు గల మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఖనిలో న్యాయవాదుల నిరసన దీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త:

హైదరాబాద్‌లో న్యాయవాది ఇజ్రాయిల్‌ను నడిరోడ్డుపై హత్య చేయడాన్ని నిరసిస్తూ గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ అడ్వకేట్ వేల్పుల మురళీధర్ యాదవ్ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో భాగంగా బాధితుల పక్షాన న్యాయం చేసేందుకు చట్ట పరిధిలో బాధితులకు రక్షణగా నిలిచేందుకు న్యాయవాదులుగా తమ వంతు బాధ్యత చేపడుతామని, వ్యక్తిగతంగా ఎవరిపై మాకు ఎలాంటి ద్వేషం ఉండదని న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి హేయమైన ఘటనలు జరగకుండా ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, సీనియర్ న్యాయవాదులు సిహెచ్.శైలజ, జూపాక వెంకటి, సంజయ్ కుమార్, పులిపాక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ నిధులతో మంచినీటి సమస్య పరిష్కారం

వీర్నపల్లి ప్రభాత వార్త :



వీర్ణపల్లి మండల కేంద్రంలో వేసవి లో తాగు నీటి ఎద్దడి సమస్య పరిష్కారానికి జిల్లా కలెక్టర్ నిధుల ద్వారా ఇ జి ఎస్ ఆఫీస్ వద్ద  కొత్త గా బోరువెల్ వేసి 7.5 బీశి మోటార్ బిగించడం జరిగింది ఇ బోర్ మోటార్ ద్వారా మండల కేంద్రంలో సగం గ్రామానికి త్రాగునీరు అందించ వచ్చునని మిషన్ భగీరథ ఏ ఇ అనిల్ అన్నారు గ్రామంలో త్రాగునీటి నీటి సమస్య అధికంగా ఉన్న సమయంలో జిల్లా కలెక్టర్ నిధుల ద్వారా బోరబావి వేసి పంపు మోటార్ బిగించి ప్రజలకు త్రాగు నీరు అందించడం సంతోష కార విషయం అన్నారు

# మంథని వార్త



## నవోదయలో సీటు సాధించిన విక్రమాదిత్య

రామగిరి ప్రభాతవార్త:



సాయి ప్రగతి విద్యా నికేతన్ విద్యార్థి ఇటీవల విడుదలైన నవోదయ పరీక్ష ఫలితాల్లో  సీటు సాధించాడు.కృష్ణవేణి టాలెంట్ స్కూల్  సెంటనరీ కాలని ఆద్వర్యంలో నడపబడుతున్న సాయి ప్రగతి విద్యానికేతన్ నుండి 25న వెలుబడిన జాతీయ స్థాయి జవహర్ నవోదయ విద్యాలయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో ఈర్ల.విక్రమాదిత్య అర్హత ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల.  శ్రీనివాస్ విక్రమాదిత్యను సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని ఉపాద్యాయులు, విద్యార్థిని,  విద్యార్థులు పాల్గొన్నారు.

## ముప్పిరి తోటలో శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు

ప్రభాతవార్త - ఎలిగేడు:



గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలను ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలోనీ గౌడ కులస్తుల ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు ప్రతి సంవత్సరం ఉగాది ముందు శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలను నిర్వహించడం ఆనవాయితీ గౌడ కులస్తుల మహిళలు నెత్తి మీద బోనాలు ఎత్తుకొని డప్పుచప్పులతో ఊరేగింపుగా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి వెళ్లి మా పిల్లాపాపలను పాడిపంటలను గొడ్డు గోదాలను చల్లంగా చూడాలి తల్లి అని మొక్కల్ని చెల్లించుకున్నారు బిజెపి రాష్ట్ర నాయకుడు ఎగొలపు సదయ్య గౌడు శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రెసిడెంట్ పూరెల్ల శ్రీనివాస్ గౌడ్ సుద్దాల సతీష్ గౌడ్ చీకటి సంతోష్  మొట్టు రాజయ్య కుమార్ గౌడ్ పూరెల్ల సాయి కుమార్ గౌడ్ కోదాటి రమణారావు లతోపాటు మహిళలు గౌడ కులస్తులు ప్రజలు పాల్గొన్నారు

## ఎలిగేడులో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఈవో

ప్రభాతవార్త ఎలిగేడు:

ఎలిగేడు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని బుధవారం పెద్దపెల్లి జిల్లా విద్యాధికారి మాధవి సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు విద్యార్థుల హాజరు శాతాన్ని చీఫ్ సూపర్డెంట్ రమేష్ ను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు

# నేటి నుండి రామలింగేశ్వర స్వామి జాతర

### ఏప్రిల్ ఒకటి వరకు జాతర ఉత్సవాలు

గొల్లపల్లి ప్రభాతవార్త :

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గొల్లపల్లి



మండలంలోని చిల్వాకోడూర్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం ఆరు రోజులపాటు వైభవంగా జాతర ఉత్సవాలు నిర్వహిస్తారు ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుండి అశేష భక్త జనం తరలివస్తారు ఓరిని కోరికలు తీర్చే రామలింగేశ్వర స్వామి భక్తుల పాలిట ఇలవేల్పుగా విరజిల్లుతున్నాడు. ఈ ఆలయం 12వ శతాబ్దపు ప్రథమార్థం లో నిర్మించబడిందని ఇక్కడి ప్రాంతవాసులు తెలుపుతుంటారు. పోలాస రాజధానిగా పోలాస రాజులు తమ రాజ్యాధికారాన్ని గోదావరి ని ఆనుకొని తూర్పున మంత్రకూటమి నుండి వరంగల్ జిల్లాలోని నర్సంపేట, గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట, చిలువకోడూర్, తదితర ప్రాంతాల నందు దేవాలయాలు నిర్మించినారని మీరు శైవ, వైష్ణ ,సౌర ,జైన దేవతల ఆరాధికులని అంటారు. జాతర ఉత్సవ వివరాలు నేడు గురువారం రోజున పుణ్యాహవచనం, అంకురార్పణం, స్వామివారి కల్యాణం, శుక్రవారం అష్ట బలి, శనివారం నాగవల్లి, ఆదివారం నూతన సంవత్సర పంచాంగ శ్రవణం, సోమవారం స్వామివారి రథోత్సవం ,మంగళవారం ఎడ్లబండ్ల పోటీలు స్వామివారి ఏకాంత సేవతో జాతర ఉత్సవాలు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు

# ఆయిల్ ఫామ్ సాగుతో అనేక లాభాలు

### ఉద్యానవన అధికారి కందుకూరి స్వాతి

గొల్లపల్లి ప్రభాతవార్త :



ఆయిల్ ఫామ్ సాగు వల్ల రైతులకు అనేక లాభాలు ఉన్నాయని ఉద్యానవనాధికారి కందుకూరి స్వాతి అన్నారు. గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట గ్రామం లో ఆయిల్ పాం సాగును ప్రోత్సహించడానికి జిల్లా లోని వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ మరియు లోహియా ఎడిబుల్ ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో ఆయిల్ పామ్ పంట మీద అవగాహన సదస్సును నిర్వహించారు. ఇందులో భాగంగా జగిత్యాల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ గొల్లపల్లి మండలంలో ఇదివరకే 330 ఎకరాలలో ఆయిల్పామ్ సాగును చేపట్టడం జరిగిందని కొత్తగా ఆయిల్ పామ్ పంట సాగు చేయడానికి ముందుకు వచ్చే రైతులకు చెట్లను 90 శాతం సబ్సిడీ పై, డ్రిప్ పరికరాలను ఈడి, సన్న చిన్న రైతులకు 90 శాతం ఎస్సీ, ఎస్టి రైతులకు 100 పర్సెంట్ సబ్సిడీ, వీడి పెద్ద రైతులకు 80!! సబ్సిడీ మీద అందించడం జరుగుతుంది ఆయిల్ పామ్ సాగు చేపట్టిన రైతులకు ఆమె తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. జగిత్యాల ఉద్యాన అధికారి కందుకూరి స్వాతి మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటల్లో మొదటి 3 సంవత్సరాలు వరి తప్ప మిగతా పత్తి, మొక్కజొన్న, పసుపు, అరటి, బొప్పాయి, కూరగాయలు అంతరపంట లుగా వేసుకోవచ్చని, తోట నిర్వహణ నిమిత్తం ఒక ఎకరానికి సంవత్సరనికి రూ. 4200/ చొప్పున 4 సంవత్సరాల వరకు రైతుకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ప్రస్తుతం ఆయిల్ పామ్ టన్ను ధర రూ. 20,878 రూపాయలు ఉందని, ఎకరానికి ప్రతి సంవత్సరం కనీసం రూ.లక్ష నికర ఆదాయం పొందవచ్చని తెలిపారు.ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ టి. సంజీవ్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ కొత్తగా చేపట్టే రైతులకు పంట సాగు గురించి వివరించారు అదేవిధంగా ఇదివరకే పంట సాగు చేపట్టిన వారికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.బుగ్గారం మండలంలోని యశ్వంత రావుపేట గ్రామంలో ఫ్యాక్టరీ నెలకొలపు తున్నామని, రైతు పండించిన గెలలని 1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం కంపెనీ కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయబడునని తెలిపారు.అదేవిధంగా వ్యవసాయ విస్తరణ అధికారి వంశీకుమార్ మాట్లాడుతూ వరికి ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని సూచించారు. రైతులు మట్టి నమూనా పరీక్ష నివేదికను అనుసరించి ఎరువులు వేయాలని తెలిపారు.ఇట్టి సమావేశంలో ఎఎంసి చైర్మన్ సంతోష్, వ్యవసాయ విస్తరణ అధికారి వంశీకుమార్ , ఉద్యాన అధికారి కె. స్వాతి, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ టి.సంజీవ్, రైతులు పాల్గొనడం జరిగింది.

# ఉద్యమకారుడి తండ్రి కి ఘన నివాళి

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని కనగర్తి (కందులపల్లె) గ్రామానికి చెందిన సీనియర్ తెలంగాణ ఉద్యమ కారుడు. తెలంగాణ ఫోరం రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్, కందుల శ్రీనివాస్ తండ్రి కందుల వెంకటయ్య చిన్నకర్మ సందర్భంగా మృతుడు వెంకటయ్య కుటుంబ సభ్యులు లను కలిసి పరామర్శించి మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపిన తెలంగాణ ఉద్యమకారుల పోరం జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి జిల్లా మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మరియు తెలంగాణ ఉద్యమకారులు. ఈ కార్యక్రమంలో దొడ్డ బాపూరావు, పెండం చేరాలు, మేక శ్రీనివాస్, పిట్టల శివకుమార్, కందుల అశోక్, దొడ్డ కోటేష్, గాన్ల శ్రీనివాస్, సాదినేని శ్రీధర్, కందుల అభిలాష్, కందుల రిషిత్ కుమార్, కందుల అనిల్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# విహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యుల పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త:



అంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామానికి చెందిన బండి ప్రసాద్ గౌడ్, మేరుగు కుమార్ గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా, వారి కుటుంబ సభ్యులను విహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, నాయ కులు బుధవారం పరామ ర్శించారు. మృతుల కుటుంబాలకు 10వేల రూపాయల చొప్పున మాజీ జడ్పిటిసి ఆముల నారాయణ చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దంపేట మాజీ సర్పంచ్ మేరుగు గురువయ్య, బిఆర్ఎస్ నాయకులు మధూకర్ రెడ్డి, పెద్దంపేట్ విహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు కోడిపుంజుల గురువేష్ తదితరులున్నారు.

# విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలి

హాలియా, ప్రభాతవార్త,మార్చి 26:

విద్యార్థులు కమ్యూనికేషన్స్ స్కిల్స్ పెంపొందించుకున్నట్లయితే ప్రపంచంలో ఎక్కడైనా రాణించవచ్చని అమెరికా ఇంజనీయర్ లు క్రీస్, థరోట లు అన్నారు. బుధవారం శ్రీశైలం పుణ్యక్షేత్రం దర్శించుకుని తిరుగు ప్రయాణంలో హాలియా పట్టణంలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే భాష పై పట్టు ఉన్నట్లైతే కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రపంచం లోని వివిధ దేశాలలో తమకు సాఫ్ట్ వేర్ కంపెనీలు ఉన్నాయని నైపుణ్యం కలిగిన విద్యార్థులకు తమ కంపెనీలో అవకాశాలు కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు, ప్రధానో పాధ్యాయులు మొదాల రవీందర్, యన్.గోపి నాయర్, మహమ్మద్ కరీం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## ఘనంగా పాఠశాలల వార్షికోత్సవం

ఎండపల్లి ప్రభాతవార్త:





మండలంలోని,కోడి పుంజుల పల్లి,ప్రాథమిక పాఠశాల ఆంగన్ వాడి పాఠశాలలో ప్రధానో పాధ్యాయురాలు మాలోతు జ్యోతి,ఉపాధ్యాయురాలు అరుణ,అంగన్ వాడి ఉపాధ్యాయురాలు చిగురు పుష్పలత ఆధ్వర్యంలో, బుధవారం పాఠశాల వార్షికోత్సవాన్ని,పండుగ వాతావరణంలో విద్యార్థుల సంబరాల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాలోతు జ్యోతి,ఉపాధ్యాయురాలు అరుణ. అంగన్ వాడి ఉపాధ్యాయురాలు చిగురు పుష్పలత,,పాఠశాల మాజీ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మూల శ్రీనివాస్ యువత, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండులు పాల్గొన్నారు,

## డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది 33వ డివిజన్లో ఒక రోజు సందర్శన చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. 33వ డివిజన్లో ప్రమాదకరంగా మారిన డ్రైనేజ్ మీద మూతలు మున్సిపల్ కార్పొరేషన్ అధికా రులతో మాట్లాడి స్థాని కులకు ఎలాంటి ఇబ్బందులు కలగక ముందే నూతన మ్యాన్ హోల్స్ మూతలను బుధవారం ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. 33వ డివిజన్లో ప్రజలు అనేక సమస్యలతో సతమతమోతున్నారని, సరైన రోడ్లు లేక, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, మంచి నీటి సమస్య తీవ్రంగా ఉందని, వీధి లైట్లు సరిగా లేక చీకటి మయం అవుతుందని, దీంతో ప్రజలు భయందోళనకు గురవుతున్నారని అన్నారు. వెంటనే అధికారులు సందర్శించి, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# రెవెన్యూ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలి

**-పురపాలక భవన పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలి**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

మంథని ప్రభాతవార్త:

రెవెన్యూ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని డివిజన్లో విస్తృతంగా పర్యటించారు. మంథని మండలం లోని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, నిర్మాణం అవుతున్న నూతన పురపాలక భవన పనులను, పరిశీలించారు. అనంతరం మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్షి స్తూ జాతీయ రహదారి 163 జీవో క్రింద ముత్తారం మండలం లక్కారం గ్రామంలో సేకరించిన భూములలో ఉన్న నిర్మాణాలకు సంబంధించిన నగదు నిర్వాసితులకు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బోరు బావులు, చెట్లు, ఇతర నిర్మాణాలకు పరిహార నిధులు ప్రతిపాదనలను సంబంధిత అధికారులు వెంటనే జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ కు పంపి త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. డివిజన్ పరిధిలో భూ శుద్దీకరణ సమయంలో జరిగిన తప్పుల సరి చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు సర్వే రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చెరువుల ఎఫ్టీఎల్ బఫర్ జోన్ పరిధి నిర్ధారించాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువు భూములలో ఆక్రమణలు ఎక్కడైనా జరిగితే వెంటనే రికవరీ చేయాలని అన్నారు. ప్రభుత్వ భూముల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములకు వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మంథని పట్టణంలో నిర్మాణం అవుతున్న నూతన పురపాలక భవనం పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయానికి వచ్చే రోడ్డు అభివృద్ధి పనులను చేపట్టాలని, రోడ్డుకు ఇరువైపులా గ్రీనరీ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్



సూచించారు. ధర్యాపూర్ ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని కలెక్టర్ సందర్శించి పిల్లల డార్మెంటరీ, భోజనశాల, వంటగది పరిశీలించారు. పిల్లలకు అందుతున్న భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆదర్శ పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని తహసిల్దార్ గిరి, ముత్తారం ఎంపీడీవో సురేష్, ఎంపీఓ గోవర్ధన్, కాల్వ శ్రీరాంపూర్ తహ సిల్దార్ జగదీశ్వర్ రావు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం అందించాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్,ప్రభాతవార్త:



ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసుల నమోదు, పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం తదితర అంశాలపై జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగింది. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నమోదైన అట్రాసిటీ కేసులు, పరిష్కరించిన కేసులు, బాధితులకు అందిన పరిహారం గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కేసు పూర్వాపరాలను పరిశీలించి బాధితులకు త్వరి తగతిన న్యాయం జరిగే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని అన్నారు. కేసుల్లో భాగంగా అవసరమైన కుల ధ్రువీకరణ పత్రం వీలైనంత త్వరగా జారీ చేయాలన్నారు. ఈ సందర్భంగా మానిటరింగ్ కమిటీ సభ్యులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. చింతకుంట లోని అంబేద్కర్ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని, భగత్ నగర్లో కేటాయించిన స్థలానికి ప్రహరీ గోడ నిర్మించాలని సభ్యులు కోరారు. కోర్టు చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం కూడలి శుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ అంశాలను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో ఎస్సీ ఎస్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కమిటీ సభ్యులకు కోరగా ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల విషయంలో త్వరిత గతిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎఫ్ఐఆర్, చార్జిషీట్, పరిష్కారం అయిన కేసులు, విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను సంవత్సరం వారీగా వెల్లడించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేష్, డిటిడిఓ జనార్ధన్, బీఎండబ్ల్యూ పవన్ కుమార్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ ప్రకాష్, ఏసిపి వెంకటస్వామి పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలు అక్రమిస్తే కఠిన చర్యలు

**ప్రభుత్వ భూములు కాపాడడం అందరి బాధ్యత**

**కాపాడడానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటాం**

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

జగిత్యాలబ్యూరో, ప్రభాతావార్త:



ప్రభుత్వ భూములు అక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం రోజున జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో అక్రమనకు గురైన 90,ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ప్రభుత్వ స్థలాన్ని సందర్శించి సర్వే నెంబర్లు వ్యూ పాయింట్స్ చెక్ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో సర్వే నెంబర్ 251, 437,సర్వే నెంబర్ కు సంబంధించి 90,ఎకరాల్లో ప్రభుత్వ అసైన్ ల్యాండ్ కు సంబంధించిన సర్వే చేపట్టడం జరిగింది. సర్వే తర్వాత ఏవైతే పట్ట అయినా భూములు ఉన్నాయో అవి అన్నీ కూడా పి ఓ టి యాక్ట్ క్రింద క్యాన్సల్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఏవైతే సెల్ అయి రిజిస్ట్రేషన్ అయినవి ఉన్నాయో అవన్నీ కూడా క్యాన్సిల్ చేయడం జరిగిందని అన్నారు. కావున 90, ఎకరాల్లో ప్రభుత్వ స్థలంలో ని సర్వేనెంబర్ 437,251, లో ఆన్ రికార్డు పరంగా గవర్నమెంట్ రికవరీ చేసుకుంది. ప్రభుత్వం పరంగా గవర్నమెంట్ ల్యాండ్ జాబితాలో ఉంది అని అన్నారు.ఇతరులు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వారికి రిజిస్ట్రేషన్ అనేది కాదు అని తెలిపారు.అంతా కూడా ప్రభుత్వ రికార్డ్ జాబితాలో ఉందని అన్నారు. గ్రౌండ్ లెవెల్లో మొత్తం అంత పరిశీలించడం జరిగింది. ముందుగా ఎవరైతే స్థలం కొన్నవారు ఇతరులకు అమ్ముకోవడం అనేది జరిగింది. వాళ్లు ఇక్కడ ఇటుక బట్టి వ్యాపారం చేయడం అంతా కూడా ప్రత్యక్షంగా చూడడం జరిగింది వాళ్లకి ప్రభుత్వం పరంగా వాళ్లందరికీ ఇదివరకే వార్నింగ్ ఇవ్వడం అనేది జరిగింది. కావున చివరి సారీ గా వార్నింగ్ ఇచ్చి వారందరికీ 48 గంటల లోపు ప్రభుత్వ స్థలంలో ఉన్న అంతా కూడా క్లియర్ చేయమని ఆదేశాలు జారీ చేశారు. లేనియెడల ప్రభుత్వ పి ఓ టి యాక్ట్ ప్రకారం ప్రభుత్వ స్థలంలో వారు వ్యాపారాలు చేసుకున్నందుకు గాను వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తం లేదంటే అంతా కూడని జప్తు చేసుకొని సీజు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని తెలిపారు.48 గంటల లోపు వారికి డెడ్ లైన్ ఇస్తున్నామని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టర్ వెంట ఇన్చార్జి ఆర్డీవో శ్రీనివాస్ ఎమ్మార్వో , శ్రీనివాస్ రూరల్ మండల్ డి ఐ ఓ ల్యాండ్ సర్వే ర్ విఠల్ మండల్ సర్వే ర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి మత్స్యకార్మికులు చేసిన పాపమేమిటి.. ?

**అసెంబ్లీలో ప్రభుత్వంపై మాటల వల విసిరిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



నాడు ఉమ్మడి రాష్ట్రం నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం సబ్బండ వర్గాల శ్రేయస్సు కోరుతూ, కులవృత్తులను బలోపేతం చేసి, ఆర్థికంగా ఆ కుటుంబాలు బాగుపడడానికి అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం 2016-2017 నుండి 2020, 2023-24 వరకు 523కోట్ల రూపాయలు ఖర్చు చేసి 550 కోట్ల చేపలను మిషన్ కాకతీయ పనులలో భాగంగా 26వేల చెరువులు, కుంటలలో అప్పటి చేప పిల్లలను, రొయ్యలను వేసి వారికి ఉపాది కల్పించిందని, 2020-23లో బిఆర్ఎస్ ప్రభుత్వం గంగపుత్రులను, ముదిరాజ్‌లకు 86కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, 22కోట్ల చేప పిల్లలు, 26కోట్ల రొయ్య పిల్లలను పెంచడం జరిగిందన్నారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో మత్స్యకార్మికులు కష్టపడి చేపల పట్టే వృత్తిని దైవంగా భావిస్తూ, వారు జీవించగలిగారని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అసెంబ్లీలో వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 34కోట్ల రూపాయల నిధులు కేటాయించి, 34కోట్ల చేప పిల్లలను చెరువులలో, కుంటలలో కలిపారని, 50లక్షల చేప పిల్లలను ఎందుకు తగ్గించారని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాటల వల విసిరారు. ఎందుకు మత్స్యకార్మికులకు నిధులు తక్కువ కేటాయించారు..? ఎందుకు చేపపిల్లలను కొనుగోలు చేయలేదు..? అంటూ కౌశిక్‌రెడ్డి అసెంబ్లీలో వాడిగా, వేడిగా ప్రశ్నించారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ పెద్ద చెరువులో అనాడు 3లక్షల 22వేల చేప పిల్లలను కలిపామని, ఈ నాడు కాంగ్రెస్ ప్రభుత్వం 1లక్ష 66వేల పిల్లలను మాత్రమే కలిపిందని, వీణవంక పెద్ద చెరువులో 1లక్షల 07వేల చేప పిల్లలు కలిపితే, ఈనాడు 78వేల చేప పిల్లలను కలిపారని, జమ్మికుంట నాయినిచెరువులో ఆనాడు 1లక్షల 60వేల చేప పిల్లలను కలిపితే, ఈ రోజు 76వేల చేప పిల్లలను కలిపారని, నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట మండలాల పరిధిలోని 304 చెరువులు, కుంటలలో 60లక్షల చేప పిల్లలను పంపిణీ చేసామని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 26లక్షల చేప పిల్లలను వేసి, 50 లక్షలు ఎందుకు తగ్గించారో..? గంగపుత్రులు (బెస్త), ముదిరాజ్‌లకు (తెనుగు) కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని, వృత్తిని నమ్ముకుని జీవించే వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చిన్నచూపు చూస్తుందని, గంగపుత్రులు, ముదిరాజ్‌లు కాంగ్రెస్ ప్రభుత్వానికి చేసిన పాపమేమిటని కౌశిక్‌రెడ్డి నిండు సభలో సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైన హుజురాబాద్ నియోజకవర్గంపై ప్రభుత్వం వివక్ష చూపకుండ కులవృత్తులు చేసుకునే వారిని ఆదుకోవాలని విన్నవించారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం గొల్ల కురుమలకు రాష్ట్రంలో మాంసాహారుల డిమాండ్ దృష్టిలో పెట్టుకుని, రాష్ట్రంలో 82లక్షల 64వేల 592 గొర్రెలను, 3లక్షల 93వేల 552 లబ్దిదారులకు పంపిణీ చేసి, మాంసాహార కొరతను తీర్చి, గొర్ల కురుముల ఆర్థిక అభివృద్దికి దోహదపడిందని కౌశిక్‌రెడ్డి స్పష్టం చేసారు. భారతదేశంలో 25శాతం మాంసాహారాన్ని తెలంగాణ రాష్ట్రం నుండి గొర్రెల పెంపకం ద్వారా ఉత్పత్తి అవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి, గొర్రె కురుమల ఆర్థిక అభివృద్దికి దోహదపడాలని కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. తాను చెబుతున్న వాస్తవాలన్ని భారత ప్రభుత్వం సోషల్ ఎకనామిక్ బుక్‌లో ప్రింట్ చేసిందని, కాంగ్రెస్ నేతలు చదువుకోవాలని కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుల వృత్తులు కనుమరుగు కాకుండా కాపాడవల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని కౌశిక్‌రెడ్డి నిండు సభలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

# రెవెన్యూ సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష**

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త:

వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో బోర్లు మంచినీటి బావుల్లో నీటిని ఎప్పటికప్పుడు పరిశీలించి మంచినీటి ఎద్దడి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు బుధవారం కాల్వ శ్రీరాంపూర్ లో ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలించి అక్రమంగా ఆక్రమించిన వారిని భూముల నుండి పంపించి స్వాధీనం చేసుకోవాలని తాసిల్దార్ ను ఆదేశించారు కబ్జాదారులు ఎంతటి వారైనా ఉపేక్షి ంచేది లేదన్నారు కలెక్టర్ వెంట తహసిల్దార్ జగదీశ్వర్ రావు రెవెన్యూ అధికారులు ఉన్నారు.

